నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర ఎన్నికల సంఘం ఝలక్
–కేబినెట్ సమావేశానికి బ్రేక్

హైదరాబాద్ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర ఎన్నికల సంఘం ఝలక్ ఇచ్చింది. గత రెండు రోజుల నుంచి కేబినెట్ సమావేశం అంటూ ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తీవ్ర నిరాశే ఎదురైంది.

ఇవాళ సాయంత్రం సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగుతుందని రెండు రోజుల క్రితం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే.ఒక వైపు లోక్‌సభ ఎన్నికల కోడ్, మరో వైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో రేవంత్ కేబినెట్ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వలేదు. ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ నెల 27న ఖమ్మం ? వరంగల్ ? నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు పోలింగ్ జరగనుంది. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు అనంతరం ఎన్నికల కోడ్ ముగియనుంది.

చురక

ఎటుచూసిన దేశంలో
ఎన్నికల్లో మతం మరక
రాజ్యాంగం లౌకికత్వ
రక్షణింక పొరక పొరక

నిరోధించే ఈసి నిఘా
నిష్పాక్షిక చర్య ధృతి
అధికారం ప్రతిపక్షం
అనే పక్షపాత కృతి

–వేల్పుల నారాయణ

హైదరాబాద్ ఆదివారం 19-5-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:223 పేజీలు:6 వెల: రూ.1/-

ఇంజినీరింగ్‌లో తగ్గిన ఉత్తీర్ణత శాతం.. అగ్రికల్చర్ విభాగంలో కాస్త మెరుగు

హైదరాబాద్, మే 18 : టీఎస్ ఎప్‌సెట్ –2024 ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ఫలితాల్లో అబ్బాయిలదే పైచేయి. ఇంజినీరింగ్ విభాగంలో టాప్ టెన్‌లో ఒక అమ్మాయి మాత్రమే నిలవగా, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో టాపర్‌గా అమ్మాయి నిలిచింది. మూడు, పది ర్యాంకుల్లోనూ అమ్మాయిలు మెరిశారు. ఇక ఇంజినీరింగ్ ఫలితాల్లో గత రెండేండ్ల ఉత్తీర్ణతతో పోల్చితే ఈ ఏడాది కాస్త తగ్గింది. అగ్రికల్చర్ విభాగంలో మాత్రం ఉత్తీర్ణత శాతం పెరిగింది.

టీఎస్ ఎప్‌సెట్ ఫలితాల్లో ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లో ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం తగ్గింది. ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లో 74.98 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇందులో అమ్మాయిలు 75.85 శాతం, అబ్బాయిలు 74.98 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంజినీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు హాజరు కాగా, 1,80,424 మంది ఉత్తీర్ణత సాధించారు. 2023 ఏడాదికి సంబంధించిన ఎంసెట్ ఫలితాల్లో ఇంజినీరింగ్ విభాగంలో 80.33 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 1,95,275 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 1,56,879 మంది క్వాలిఫై అయ్యారు. 2022 ఇంజినీరింగ్ ఫలితాలను పరిశీలిస్తే.. 80.41 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 1,56,860 మంది పరీక్షకు హాజరు కాగా, 1,26,140 మంది క్వాలిఫై అయ్యారు.

ఇక అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌లో ఈ ఏడాది 89.66 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇందులో అమ్మాయిలో 90.18 శాతం, అబ్బాయిలు 88.25 శాతం ఉత్తీర్ణత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల ప్రవేశ పరీక్షలకు 91,633 మంది విద్యార్థులు హాజరు కాగా, 82,163 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 2023 ఫలితాలను పరిశీలిస్తే.. అగ్రికల్చర్, మెడిసిన్ విభాగంలో 86.31 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, 2022లో 88.34 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

యువత ఆలయాలకు రావాలంటే ఆ పని చేయాలి : ఇస్రో చైర్మన్

తిరువనంతపురం, మే 18 : యువత ఆలయాలకు రావాలంటే ఆలయాల్లో తప్పనిసరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేరళ రాజధాని తిరువనంతపురంలోని శ్రీ ఉదియనూర్ దేవీ ఆలయంలో ఇస్రో మాజీ ఛైర్మన్ మాధవన్ నయ్యర్ చేతుల మీదుగా ఆయన శనివారం ఓ అవార్డు అందుకున్నారు.

ఈ సందర్భంగా సోమనాథ్ మాట్లాడుతూ.. ఆలయాలు దేవుడిని స్మరించుకునేందుకు వచ్చే వృద్ధులకు మాత్రమే కాకుండా సమాజాన్ని మార్చే ప్రదేశాలుగా మారాలన్నారు. సమాజాన్ని మార్చే శక్తి గుడులకు ఉంటుంది. దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలకు యువతను రప్పించాలి. నా అవార్డు ప్రదాన కార్యక్రమంలో యువత ఎక్కువగా కనిపిస్తారని ఆశించాను. కానీ యువత ఎక్కువగా రాలేదు. వారిని ఆకర్షించడానికి ఆలయాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని సోమనాథ్ సూచించారు.

పుస్తకాలు చదివే ఆసక్తి ఉన్న యువత ఆలయాల బాట పడతారు. పుస్తకాలు చదివి జ్ఞానసంపద పెంచుకుని, ఉన్నతమైన జీవితానికి బాటలు వేసుకుంటారు. ఆలయ సిబ్బంది లైబ్రరీలను అందుబాటులోకి తెస్తే ఎన్నో మార్పులు చూడవచ్చు అని సోమనాథ్ ఆసక్తికర సలహా ఇచ్చారు.

చిన్న చిన్న అంశాలపై మాట్లాడి ప్రధాన మంత్రి స్థాయి దిగజార్చద్దు..
–ప్రధాని వ్యాఖ్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్

హైదరాబాద్ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఉచిత బస్సు సౌకర్యాల పై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ గట్టి కౌంటర్ ఇచ్చారు. చిన్న చిన్న అంశాల పై మాట్లాడి ప్రధాన మంత్రి స్థాయి దిగజార్చద్దని విజ్ఞప్తి చేసారు. మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయడాన్ని ప్రధాన మంత్రి స్థాయిలో జీర్ణించుకోలేక పోతున్నారు. కొన్ని రాష్ట్రాలు అక్కడ ఉన్న పరిస్థితుల దృష్ట్యా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాయి..వాస్తవంగా ఆర్టీసి లో ప్రయాణానికి.మెట్రో ప్రయాణానికి సంబంధం లేదు..మెట్రో సెక్టార్ వేరు.ఇప్పటికీ కూడా మెట్రో లో బోగిలు పెంచాలని విజ్ఞప్తి చేసారు.ప్రధాన మంత్రి రాజకీయ లబ్ధికి సంబంధించిన ఆలోచన చేస్తున్నారా..బస్సు ప్రయాణం విషయంలో ప్రధాన మంత్రి ఎందుకు అలా మాట్లాడారని ప్రశ్నించారు.తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉండదు.ఇంకా రూట్లు పెంచి కొత్త బస్సులు పెంచి పథకాన్ని మరింత ముందుకు తీసుకుపోతాం..ఇంకా మరిన్ని సౌకర్యాలు కల్పించడంలో మా ప్రయత్నాలు మరింత కొనసాగుతాయి.ప్రధాన మంత్రి మహిళలకు బస్సు సౌకర్యం పై ఆడిపోసుకోవడం బంద్ చేసుకోవాలి..ఉచితంగా బస్సు సౌకర్యం ఇచ్చినంత మాత్రాన ఎదో నష్టం జరుగుతున్నట్లు మాట్లాడడం సరికాదన్నారు.ఇలా చిన్న చిన్న అంశాల పై మాట్లాడి ప్రధాన మంత్రి స్థాయి దిగజార్చద్దు..

తెలంగాణకు కావలసింది అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు : కేటీఆర్

హైదరాబాద్, మే 18 :ఈరోజు తెలంగాణకు కావలసింది అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు.. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఖమ్మం – వరంగల్ – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి హన్మకొండ జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. ప్రతిష్టాత్మక బిట్స్ పిలానిలో విద్యాభ్యాసం చేశారు. మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్‌లో డ్యూయల్ మాస్టర్స్ డిగ్రీ పొందారు. అమెరికాలో ఏడేళ్ల పాటు పలు అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగం చేసిన రాకేష్ రెడ్డి.. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారని కేటీఆర్ తెలిపారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డి

అద్భుతమైన వాగ్ధాటి, పోరాట పటిమ, ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డి.. సమకాలీన రాజకీయాంశాలపై, ఆర్థిక స్థితిగతులపై ప్రముఖ వార్తా పత్రికల్లో ఆర్టికల్స్ రాయడమే కాకుండా నవశకానికి నాంది, ప్రగతి రథ చక్రాలు, ఫిస్కల్ ఫెడరలిజం, ద డాన్ ఆఫ్ న్యూ ఎరా, తెలంగాణ ఎకానమీ లాంటి పుస్తకాలను రచించారు. సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు ఇండియన్ ఎకానమీ, తెలంగాణ ఎకానమీపై గెస్ట్ లెక్చర్లు కూడా ఇచ్చారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే పేద విద్యార్థుల కోసం రాకేష్ రెడ్డి ఈ–క్లాసెస్ యాప్ అనే ఫ్రీ కోచింగ్ యాప్‌ను రూపొందించి ఉచితంగా అందజేశారు. హన్మకొండలో మెగా జాబ్ మేళాలు నిర్వహించారు. టీవీ చర్చల్లో చురుగ్గా పాల్గొని, విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యల, హక్కులపై బలంగా గళం విప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు.

రుద్యోగుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాడు..

కరోనా మహమ్మారి సమయంలో, వరంగల్‌లో వరదలు వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలిచి తన వంతు సహాయాన్ని అందించారు. ఇండస్ ఫౌండేషన్ ద్వారా ఓరుగల్లులో కూచిపూడి, పేరిణి లాంటి నృత్య కళలను, పల్లె సంస్కృతులను, సాహిత్యాన్ని, మన జానపద కళారూపాలను పరిరక్షించడం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారు. కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న రాకేష్ రెడ్డి.. ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సరైన చాయిస్. యువకుడు, ఉన్నత విద్యావంతుడు, ప్రశ్నించే తత్వం, లోతైన విషయ పరిజ్ఞానం ఉన్న రాకేష్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే.. పట్టభద్రుల గొంతుకగా నిలుస్తారు. నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాడు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో మీ మొదటి ప్రాధాన్యత ఓటు రాకేష్ రెడ్డికే వేసి.. వారిని గెలిపించాలని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఇక పంచాయితీ సమరం..

–జులై మొదటి వారంలో షెడ్యూల్
–అదే నెల చివరి వారంలో నోటిఫికేషన్
–ఆగస్ట్ 10 తేదీన ఒకే విడతలో పోలింగ్
-12,814 గ్రామపంచాయతీలు, 88,682 వార్డులకు ఎన్నికలు

హైదరాబాద్, మే 18 :తెలంగాణలో కొద్ది రోజుల క్రితమే లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసింది.. ఇక.. రాష్ట్రంలో అతి త్వరలోనే పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి.. అనధికార సమచారం ప్రకారం జూన్ మొదటి వారంలో వార్డుల విభజన.. రెండో వారంలో రిజర్వేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. మూడో వారంలో సర్పంచ్‌లకు రిజర్వేషన్ ప్రక్రియ.. జులై మొదటి వారంలో షెడ్యూల్, చివరి వారంలో ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కానున్నట్టు సమాచారం అందుతోంది.

షెడ్యూల్ ప్రకారం ఆగష్టు 2 లోపు ఎన్నికల నిర్వహణ జరగనుండగా.. ఆగస్టు 10లోపు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నట్టు సమాచారం. మధ్యాహ్నం1 గంట వరకు పోలింగ్.. 2 గంటల తర్వాత కౌంటింగ్.. అదే రోజు ఉప సర్పంచ్ ఎన్నిక జరుగుతుంది. తెలంగాణలో మొత్తం 12,814 గ్రామపంచాయతీలు, 88,682 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.

మెట్రో రైలు టైమింగ్స్ పొడిగించలేదు..
వార్తలను ఖండించిన అధికారులు

హైదరాబాద్, మే 18 :। హైదరాబాద్ మెట్రో రైలు టైమింగ్స్‌ను పొడించారని జరుగుతన్న ప్రచారాన్ని హెచ్ఎంఆర్ఎల్ అధికారులు ఖండించారు. మెట్రో రాకపోకల్లో ఎటువంటి మార్పులు చేయలేదని తెలిపారు. యథావిధిగానే ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మాత్రమే మెట్రో రైళ్లు నడుస్తాయని స్పష్టం చేశారు.

హైదరాబాద్ మెట్రో చివరి రైలు రాత్రి 11 గంటలకు ఉండగా.. ఇక నుంచి ఆ రైలు 11.45 గంటలకు బయలుదేరి.. గమ్యస్థానానికి 12.45 గంటలకు చేరుకుంటుందని ప్రచారం జరిగింది. అలాగే ప్రతి సోమవారం ఉదయం 5.30 గంటలకే మెట్రో రాకపోకలు మొదలు కానున్నాయని కూడా వార్తలు వచ్చాయి. అయితే మెట్రో రైలు టైమింగ్స్ పొడిగింపుపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మెట్రో అధికారులు స్పష్టం చేశారు. ఈ టైమింగ్స్‌పై కేవలం పరిశీలన మాత్రమే జరిగిందని.. తుది నిర్ణయమేదీ తీసుకోలేదని వెల్లడించారు. ప్రయాణికుల రద్దీ, రైళ్ల అందుబాటు, ట్రాక్ నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని వివరించారు. మెట్రో రైళ్ల టైమింగ్స్‌పై ప్రయాణికులు అయోమయానికి గురికావద్దని సూచించారు.

దేశంలో బలీయమైన ప్రభుత్వం ఉంటే శత్రు దేశాలు కన్నెత్తి చూడవు
– పాకిస్థాన్ 70 ఏళ్లుగా ఇండియాను కష్టపెడుతూ వచ్చింది
– కానీ నేడు 'చిప్ప చేత పట్టుకుని అడుక్కునే స్థితికి చేరింది'.

అంబాల(హర్యానా) మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ప్రధాని నరేంద్ర మోడీ హర్యానాలోని అంబాల లో ఎన్నికల ర్యాలీలో ప్రసంగించారు. దేశంలో బలీయమైన ప్రభుత్వం ఉంటే శత్రు దేశాలు మన దేశాన్ని ఛాలెంజ్ చేయలేవని అన్నారు. 70 ఏళ్లుగా మన దేశాన్ని శత్రు దేశం బాంబులతో చికాకు పరుస్తూ వచ్చిందన్నారు.

'' పాకిస్థాన్ 70 ఏళ్లుగా ఇండియాను కష్టపెడుతూ వచ్చింది. కానీ నేడు 'చిప్ప చేత పట్టుకుని అడుక్కునే స్థితికి చేరింది'. అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) నుంచి బెయిలవుట్ ప్యాకేజీలు కోరుతోంది'' అన్నారు.'' దేశంలో బలీయమైన ప్రభుత్వం ఉంటే శత్రు దేశాలు వణికిపోతాయి'' అని కూడా ఆయన అన్నారు. ''దేశంలో లోక్ సభ ఎన్నికలకు ఇంకా కేవలం రెండు వారాల సమయమే ఉంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగనున్నది. ప్రస్తుత ఎన్నికల్లో బిజెపి గెలుస్తుంది. జూన్ 4కు ఇంకా కేవలం 17 రోజులే ఉన్నాయి. కాంగ్రెస్ దాని ఇండీ అలయెన్స్ పార్టీలు పూర్తిగా దెబ్బతిన్నాయి'' అన్నారు.నరనరాల్లో దేశభక్తి ఉన్న రాష్ట్రం హర్యానా అని ఆయన తన ప్రసంగంలో కీర్తించారు. హర్యానా ఏమంటుందంటే ' ఫిర్ ఏక్ బార్' అని మోడీ అనగానే? 'మోడీ సర్కార్' అంటూ ప్రజలు రెస్పాండ్ అయ్యారు. కాంగ్రెస్ చరిత్ర అంతా అవినీతిమయం, వోసాలతో కూడుకున్నదేనని మోడీ ఆరోపించారు. ''కాంగ్రెస్ మొదటి కుంభకోణమే సైనిక సాయుధ బలగాలకు సంబంధించింది. అధికారంలో కొనసాగడానికి కొత్త స్కామలతో ఆ పార్టీ తన ట్రాక్ రికార్డును కొనసాగించింది. బోఫోర్స్ స్కామ్, సబ్ మెరైన్ స్కామ్, హెలికాప్టర్ స్కామ్ వంటివి జరిగాయి. భారత దేశం బలహీనంగా ఉండడానికి కాంగ్రెస్ సాయుధ బలగాలను బలహీనంగా ఉంచింది. ఆయుధాల దిగుమతుల పేరిట డబ్బు సంపాదించుకుంది. జవానులకు ఏమి కావాలో కూడా వారు లెక్కలోకి తీసుకోలేదు'' అని మోడీ ఆరోపించారు.

కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంది కాబట్టే బాంబును అడుక్కునే చిప్పలో వేసి పాక్ చేతికిచ్చాం : ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, మే 18 :కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంటే శత్రువు ఏం చేయాలన్నా ఒకటికి వందసార్లు ఆలోచిస్తాడని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హర్యానా రాష్ట్రంలోని అంబాలాలో జరిగిన బహిరంగసభలో మోదీ ప్రసంగించారు. కేంద్రంలో గత పదేళ్లుగా దమ్మున్న ప్రభుత్వం ఉంది కాబట్టే బాంబును అడుక్కునే చిప్పలో వేసి పాకిస్థాన్ చేతిలో పెట్టామని ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు.

'పాకిస్థాన్ దగ్గర ఆటం బాంబు ఉన్నది జాగ్రత్త' అని కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ పైవిధంగా స్పందించారు. తాను మణిశంకర్ మాట్లాడిన ఒక వీడియోను ఫోన్‌లో చూశానని, అందులో ఆయన 'భారత్.. పాకిస్థాన్‌ను గౌరవించి తీరాలి. ఎందుకంటే పాకిస్థాన్ దగ్గర ఆటం బాంబు ఉంది' అని వ్యాఖ్యానించారని మోదీ చెప్పారు. ఇండియా కూటమికి చెందిన నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూఖ్ అబ్దుల్లా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారని ప్రధాని గుర్తుచేశారు.

కానీ గత పదేళ్లుగా కేంద్రంలోని బలమైన ప్రభుత్వం పాకిస్థాన్‌ను కట్టడి చేసిందని, వారి దగ్గరున్న బాంబును అడుక్కునే పాత్రలో వేసి వాళ్ల చేతిలోనే పెట్టిందని ప్రధాని మోదీ అన్నారు. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంటే శత్రువు ఏదైనా చేయాలనుకుంటే ఒకటి వందసార్లు ఆలోచించాల్సి వస్తుందని చెప్పారు. కేంద్రంలో సర్కారు బలంగా ఉంది కాబట్టే జమ్ముకశ్మీర్‌లో 370 ఆర్టికల్‌ను రద్దుచేసి అభివృద్ధికి బాటలు వేశామని అన్నారు.

నేటి కందం– నేటికీ అందం

కరవరదుడు దయజూడగ
సరసిజ నేత్రుని మహేంద్ర చౌదరి గారిన్
పరిపాలన చేయ ఫిజీ
వరసీమ ప్రధాని పదవి వరియించె ధృతిన్

(19–5–1999 భారత సంతతికి చెందిన మహేంద్రచౌదరి ఫిజీ ప్రధానిగా ఎన్నికైన రోజు)

–రాధశ్రీ
సెల్:9494481210

మూడు జిల్లాలకు కొత్త ఎస్పీల నియమకం

అమరావతి మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): ఆంధ్రప్రదేశ్‌లోని మూడు జిల్లాలకు కొత్త ఎస్పీల(ాఖబ) ను నియమించారు. ఈ మేరకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఎస్పీగా గౌతమీ శాలి , తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్ , పల్నాడు జిల్లా ఎస్పీగా మలికా గార్గ్ ను నియమించారు. అదే విధంగా పల్నాడు జిల్లా కలెక్టర్ గా శ్రీకేష్ బాలాజీ ని నియమించారు.ఈనెల 13న జరిగిన పోలింగ్ రోజు, తరువాత జరిగిన మూడు జిల్లాలో జరిగిన హింసాత్మక ఘటనలను సీరియస్‌గా తీసుకున్న కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డీజీపీల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఘటనలపై వెంటనే స్వయంగా వచ్చి నివేదికలను అందజేయాలని ఆదేశించిన మేరకు సీఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ హరీష్ కుమార్ ఢిల్లీకి వెళ్లి నివేదికను అందజేశారు. సీఈసీ ఆదేశాల మేరకు పల్నాడు కలెక్టర్‌ను, మూడు జిల్లాల ఎస్పీలను బదిలీ చేయడంతో ఖాళీ అయిన పోస్టులలో కొత్తవారిని నియమించింది.

కదులుతున్న బస్సులో మంటలు .. 9 మంది సజీవ దహనం

ఛండీగఢ్ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కదులుతున్న బస్సులో మంటలు అంటుకోవడంతో 9 మంది సజీవ దహనమైన సంఘటన హర్యానాలోని కెఎంపి ఎక్స్‌ప్రెస్ హైవేపై జరిగింది.

పోలీసులు తెలిపిని వివరాల ప్రకారం.. ప్రవేటు బస్సు 60 మంది ప్రయాణికులతో ఉత్తర ప్రదేశ్‌లోని మథుర నుంచి పంజాబ్ లోని జలంధర్‌కు వెళ్తోంది. హర్యానాలోని కెఎంపి ఎక్స్‌ప్రెస్ హైవే పైకి రాగానే బస్సులో మంటలు చెలరేగాయి. చూస్తుండగా మంటల్లో 9 మంది సజీవ దహనం కాగా 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. అగ్ని మాపక సిబ్బంది, పోలీసులు అక్కడికి చేరుకొని మంటలను ఆర్పేశారు. తీవ్రంగా గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. షార్ట్ సర్క్యూట్‌తోనే ఈ ప్రమాదం జరిగిందిన పోలీసుల వెల్లడించారు.

పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిని వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.

హైదరాబాద్‌లో భారీ వర్షం.. చెరువును తలపిస్తున్న విజయవాడ హైవే

హైదరాబాద్, మే 18 : హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. గంటకు 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచాయి. దీంతో పనామా–ఎల్బీనగర్ మధ్య వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి ఆదేశించారు. హైదరాబాద్ వర్షాలపై నీరు చేరి చెరువును తలపిస్తోంది. దీంతో పనామా–ఎల్బీనగర్ మధ్య వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి ఆదేశించారు. హైదరాబాద్ వర్షాలపై జోనల్ కమిషనర్లు, ఎస్ఈలతో మేయర్ విజయలక్ష్మి శనివారం సాయంత్రం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా లోతట్టు ప్రాంతాలు, నాలాలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ముగ్గురు యువకులు మృతి

అమరావతి, మే 18 :అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో విషాదం చోటు చేసుకుంది. రావులపాలెం గ్రామానికి చెందిన యువకులు గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగి చనిపోయారు. మృతులు ఈశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, జయకుమార్‌గా గుర్తించారు. మరో ఇద్దరు విద్యార్థులు సురక్షితంగా ప్రాణాలతో బయట పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు గజ ఈతగాళ్లతో మృతదేహాలను బయటకు తీయించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

కొత్తగా ఏర్పడనున్న ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్న అంతర్జాతీయ సంక్షోభాలు?!

18వ పార్లమెంట్ ఏర్పాటుకు సుదీర్ఘకాలం పాటు జరుతున్న సాధారణ ఎన్నికలు 01 ఏప్రిల్ నుంచి 01 జూన్ 2024 వరకు కొనసాగుతున్నాయి. జూన్ 04న ఫలితాలు వెలువడి నూతన ప్రభుత్వం ఏర్పడనుంది. నూతనంగా ఏర్పడనున్న కేంద్ర ప్రభుత్వానికి పలు జాతీయ అంతర్జాతీయ సమస్యల మాలలు ఎదురు చూస్తూ సవాళు విసురుతున్నాయి. అంతర్జాతీయ వేదికలో యూఎస్ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి చందంగా మారి, అమెరికా పరువుప్రతిష్టలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. యువభారతంలో ఉద్యోగ ఉపాధుల కల్పన, సంక్షేమ పథకాలతో పాటు సమ్మిళిత సమగ్రాభివృద్ధికి సమతుల్యంగా బాటలు వేయడం, ప్రైవేటీకరణతో పాటు పెట్టుబడుల ఉపసంహరణలు, దేశీయ వలసల కట్టడి, పేదరిక నిర్మూలన, నైపుణ్య యువత సృష్టి, పారిశ్రామిక ప్రగతి లాంటి పలు సమస్యల రాజ్యమేలుతున్న వేళ నూతన ప్రభుత్వానికి అనేక సవాళ్లు ఎదురుకానున్నాయి.

రెండు యుద్ధాల్లో సందిగ్ధ స్థితుల్లో యూఎస్:

రష్యా – ఉక్రెయిన్ యుద్ధం 24 ఫిబ్రవరి 2022 నుంచి గత 29 మాసాలుగా భీకరంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఉక్రెయిన్‌కు వెన్ను దన్నుగా ఉంటూ వస్తున్న ప్రపంచ ఆర్థిక, మిలిటరీ శక్తిగా పేరొందిన అగ్ర అమెరికా నేడు తీవ్రమైన సందిగ్ధంలో పడి కొట్టుమిట్టాడుతున్నది. ఈ విషయంలో అమెరికన్ సమాజంతో పాటు యూఎస్ పాలకులు విభిన్న రకాలైన వాదనలు చేస్తూ జో బైడెన్‌ను ఇరకాటంలోకి నెడుతున్నారు. యుద్ధ ముగింపు కోసం ఎదురు చూస్తున్న యూఎస్ ప్రభుత్వం ఉక్రెయిన్‌కు పూర్తి చేయూత అందించలేక, రష్యా ఆదిపత్యాన్ని సహించలేకుండా కుడితిలో పడిన ఎలుక వలె కొట్టుమిట్టాడుతున్నది. గత 7 మాసాలుగా జరుగుతున్న ఇజ్రాయిల్ – హమాస్ యుద్ధంలో ఇజ్రాయిల్‌ను వారించినప్పటికీ అది కాల్పుల విరమణకు ముందుకు రాకపోవడంతో ఇజ్రాయిల్‌కు ఆయుధాలు, ఆర్థిక సహాయం అందించడం పూర్తిగా విరమించకుండా సందిగ్ధంలో సతమతమవుతున్నది. ఈ రెండు యుద్ధాల విషయంలో అమెరికా కడు దయనీయ స్థితిలో ఉంటూ ఏం చేయాలో పాలుపోక దయనీయమైన స్థాయికి చేరింది. నేడు అమెరికా ఆధిపత్యానికి గండి కొడుతూ పెను సవాళ్లుగా ఈ రెండు యుద్ధాలు నిలుస్తున్నాయి.

ఇండో పసిఫిక్ ప్రాంత అస్థిరతలు:

ఇండో – పసిఫిక్ ప్రాంత ఆదిపత్య విషయంలో అమెరికా ఒక అడుగు వెనక్కి వేసి చైనాతో చర్చలు జరపడం, థైవాన్ విషయంలో చైనాకు అడ్డురామనే పరోక్ష సంకేతాలు ఇవ్వడం, జనవరి 2024లో జరుగనున్న "క్వాడ్ (ఆస్ట్రేలియా, ఇండియా, జపాన్, యూఎస్)" దేశాల కూటమి సమావేశం నిరవధికంగా వాయిదా పడడం కూడా యూఎస్ విపరీత ఆలోచనలకు అద్దం పడుతున్నాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో 04 జూన్ 2024న ఏర్పడనున్న కొత్త ప్రభుత్వం తనదైన దౌత్య విధానాలను ప్రకటించాల్సి ఉన్నది. అమెరికా ఎన్నికల్లో జో బైడెన్, ట్రంప్‌ల్లో ఎవరు గెలుస్తారనే అంశం మీద మన భారత దౌత్య నీతి ఆధారపడి ఉంటుంది. కొత్తగా భాజపా నేతృత్వ ఎన్‌డిఏ అధికారాన్ని చేజిక్కించుకున్నట్లయితే నరేంద్ర మోదీ ట్రంప్ పార్టీ గెలుపును ఆశించవచ్చని విదేశీ వ్యవహారాల నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇండో – పసిఫిక్ ప్రాంత ఆదిపత్యానికి ఏర్పడిన 'క్వాడ్' కూటమితో పాటు ఆస్ట్రేలియా, యూకె, యూఎస్‌లు కలిసి 'అకుస్' కూటమిని కూడా ఏర్పరచవచ్చని సంకేతాలు వెలువడుతున్నాయి.

2030 నాటికి భారతం 3వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం:

ప్రస్తుతం అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన 5వ దేశంగా ఆసియా ఖండంతో పాటు ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తున్న భారతం 2030 నాటికి మూడవ స్థానానికి చేరాలని కలలు కంటున్నది. ఈ కలలు సాకారం కావడానికి కొత్తగా ఏర్పడనున్న ప్రభుత్వం తన సామర్థ్యాలను రుజువు చూసుకోవలసి ఉంటుంది. ఆర్‌సిఈపి (రిజినల్ కాంప్రహెన్సివ్ ఎకనమిక్ పార్ట్‌నర్‌షిప్)కు దూరంగా ఉండడంతో పాటు యూకె, యూరోపియన్ యూనియన్‌లతో 'పరిమిత స్నేహం' చేయడం కూడా భారత అభివృద్ధికి కొంత విఘాతాన్ని కలిగించవచ్చు. గత కొన్ని మాసాలుగా వేసిన అంచనాల ప్రకారం బహుళజాతి కంపెనీల పెట్టుబడులు చైనా నుంచి ఇండియాకు మారవచ్చనే అంశంలో వేగంగా ముందడుగులు పడడం లేదు. చమురు ఉత్పత్తి దేశాలతో సమన్వయం, అంతర్జాతీయ వేదికపై చేసిన వాగ్దానాలను నిలుపుకునేందుకు 2070 నాటికి జీరో ఉద్గార దేశంగా అవతరించడం లాంటి సవాళ్లను ధీటుగా ఎదుర్కొనే ప్రభుత్వం ఏర్పడితేనే భారత పరువు ప్రతిష్టలు విశ్వ స్థాయిలో ఇమడించబడతాయని స్పష్టం చేస్తున్నారు.

ప్రపంచ అగ్రగామి దేశాల సరసన భారతం నిలవడానికి కొత్త ప్రభుత్వం మరింత ఆలోచనలను, నవ్య పథాన కృషిని చేయాల్సి ఉంటుంది. మన ఇరుగు పొరుగు దేశాలతో సత్సంబంధాలను నెలకొల్పుకుంటూ ప్రాంతీయ శాంతి స్థాపనకు కృషి చేయాలి. అధికారం పూల బాట కాదని, అదో దేశ పరువును నిలిపే మహత్తర బాధ్యతని నూతన పాలకులు ఒళ్లు దగ్గర పెట్టుకొని మెదడుకు పదును పెట్టి ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం పొందే దిశగా ధైర్యంగా, సగర్వంగా అడుగులు వేయాలని భారతీయ పౌర సమాజం కోరుకుంటున్నది. ప్రపంచ శాంతితోనే విశ్వ మానవాళి ప్రగతి ముడిపడి ఉందని అందరూ అంగీకరించి ఆ దిశగా ఆలోచనలు, ఆచరణలు చేయాలని కోరుకుందాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

DPIIT న్యూఢిల్లీలో ONDC స్టార్టప్ మహోత్సవ్ నిర్వహించింది; డిజిటల్ కామర్స్ కోసం ఓపెన్ నెట్‌వర్క్‌ను ప్రభావితం చేయడానికి స్టార్టప్‌ల కోసం వేదిక

న్యూఢిల్లీ, మే 18 :డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి) 2024 మే 17వ తేదీన న్యూఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో 'ONDC స్టార్టప్ మహోత్సవ్'ను నిర్వహించింది. ఈ కార్యక్రమం DPIITయొక్క రెండు ప్రధాన కార్యక్రమాల వేడుకలు మరియు సహకారానికి ప్రతీక – స్టార్టప్ ఇండియా ఇనిషియేటివ్ మరియు ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ .డిపిఐఐటి కార్యదర్శి శ్రీ రాజేష్ కుమార్ సింగ్, స్టార్టప్ వృద్ధి మరియు ఆవిష్కరణల కోసం పర్యావరణ వ్యవస్థను పెంపొందించడం మరియు ప్రోత్సహించడంలో ప్రభుత్వం యొక్క తిరుగులేని నిబద్ధతను నొక్కిచెప్పారు. ఆయన మాట్లాడుతూ, "ONDC స్టార్టప్ మహోత్సవ్ అనేది ONDC ద్వారా అన్‌లాక్ చేయబడిన అవకాశాలను ఉపయోగించుకోవడానికి భారతదేశంలోని స్టార్టప్‌లకు ఒక ఇన్‌ఫ్లెక్షన్ పాయింట్. నెట్‌వర్క్ గత ఒకటిన్నర సంవత్సరాలుగా వేగంగా అభివృద్ధి చెందింది మరియు పరిపక్వం చెందింది, మరియు నేటి సెషన్ భారతదేశంలో డిజిటల్ వాణిజ్యాన్ని ప్రజాస్వామ్యీకరించడానికి DPIIT మరియు పరిశ్రమ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

ఈ ఈవెంట్‌లో హైబ్రిడ్ మోడ్‌లో దాదాపు 5,000 స్టార్టప్‌లు పాల్గొన్నాయి. స్టార్టప్‌లు, యునికార్న్‌లు మరియు EaseMyTrip, OfBusiness, Winzo, Livspace, GlobalBees, Pristyn Cars, Cars24, Physics Wallah, PolicyBazaar మరియు Zerodha, వంటి అధిక వృద్ధి వ్యాపారాలతో సహా 125 మందికి పైగా పర్యావరణ వ్యవస్థ వాటాదారులు ఈ కార్యక్రమంలో సంతకం చేశారు. ఈ Lol లు ONDC యొక్క సామర్థ్యాన్ని మరియు ప్లాట్‌ఫారమ్‌తో సహకరించడానికి దేశంలోని ప్రముఖ స్టార్టప్‌ల ఆసక్తిని సూచిస్తాయి.

జాయింట్ సెక్రటరీ, DPIIT శ్రీ సంజీవ్, స్టార్టప్‌లు మరియు ONDC మధ్య నిరంతర సహకారం కోసం ప్రభుత్వ దృష్టిని నొక్కి చెప్పారు. ఆయన మాట్లాడుతూ, "న్యూవేషన్‌ను నడపడం, పోటీని పెంపొందించడం మరియు వినియోగదారుల ఎంపికను మెరుగుపరచడం ద్వారా స్టార్టప్‌లు ONDC పర్యావరణ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయి. నేటి ఈవెంట్‌లో 125 కంటే ఎక్కువ స్టార్టప్‌లు రాఔఆఅ నెట్‌వర్క్‌కు ఆన్‌బోర్డ్‌కు కట్టుబడి ఉన్నాయి, ఇది జాతీయ చొరవ యొక్క ఉత్సాహం మరియు వేగాన్ని ప్రతిబింబిస్తుంది.

లెఫ్టినెంట్ జనరల్ PS భగత్ మెమోరియల్ లెక్చర్ యొక్క రెండవ ఎడిషన్ ఇండియన్ ఆర్మీచే నిర్వహించబడింది

న్యూఢిల్లీ, మే 18 :"లెఫ్టినెంట్ జనరల్ ఖూ భగత్ మెమోరియల్ లెక్చర్" రెండవ ఎడిషన్‌ను ఇండియన్ ఆర్మీ మరియు యునైటెడ్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా (USI) మానెక్షా సెంటర్‌లో "రైజింగ్ ఇండియా విజన్‌ని రియలైజ్ చేయడానికి సాయుధ దళాల సహకారం" అనే అంశంపై నిర్వహించింది. 14 అక్టోబర్ 2022న ఆర్మీ స్టాఫ్ చీఫ్ (COAS) USIలో స్థాపించబడిన లెఫ్టినెంట్ జనరల్ ఖూ భగత్ మెమోరియల్ చైర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో భాగంగా ఈ ఉపన్యాసం నిర్వహించబడింది.

లెఫ్టినెంట్ జనరల్ ఐ పర్నాయక్ (రిటైర్డ్), అరుణాచల్ ప్రదేశ్ గౌరవనీయ గవర్నర్, "ఉద్భవిస్తున్న భారతదేశం యొక్క విజన్‌ను సాకారం చేయడానికి సాయుధ దళాల సహకారం" అనే అంశంపై కీలక ప్రసంగం చేశారు. లెఫ్టినెంట్ జనరల్ భగత్ సైనిక జీవితంలోని గొప్ప వారసత్వం నుండి వృత్తాంతాలను గుర్తుచేసుకుంటూ, దేశ నిర్మాణంలో భారత సాయుధ దళాల యొక్క కీలక పాత్ర మరియు సహకారాన్ని గౌరవనీయమైన గవర్నర్ వివరించారు.

గౌరవనీయమైన గవర్నర్ భారత సాయుధ బలగాలు వెలుపల ఆకస్మిక మరియు రక్షణ దౌత్య కార్యక్రమాలలో అందించిన విశేషమైన సహకారాన్ని గుర్తించారు. అతను మారుతున్న వార్‌ఫేర్ ఎవల్యూషన్, సాయుధ దళాల ఆధునికీకరణ, సెల్ఫ్–రిలయన్స్ డ టెక్నాలజీ ఇన్‌ఫ్యూషన్, నెట్–సెంట్రిక్ మరియు గ్రే జోన్ వార్‌ఫేర్‌పై తన ఆలోచనలను పంచుకున్నాడు.

ఈ కార్యక్రమంలో COAS జనరల్ మనోజ్ పాండే ప్రత్యేక ప్రసంగం చేశారు.

రెండవ ప్రపంచ యుద్ధంలో విక్టోరియా క్రాస్ అవార్డు పొందిన లెఫ్టినెంట్ జనరల్ భగత్, శత్రువుల కాల్పుల్లో మందుపాతరలను తుడిచిపెట్టాడు, మూడుసార్లు మందుపాతర పేలుడుకు గురయ్యాడు, ఇంకా నిర్జీత పనిని పూర్తి చేశాడు. తన మనుషులను 96 గంటల పాటు నిరంతరం నడిపించాడు.

లెఫ్టినెంట్ జనరల్ ఖూ భగత్ యొక్క దార్శనికత మరియు దూరదృష్టి గురించి ఆూా మాట్లాడుతూ, ''జనరల్ భగత్, ప్రగతిశీల ఆలోచనాపరుడు మరియు భవిష్యత్తు వాది అయినందున, దాదాపు ఏడు దశాబ్దాల క్రితమే పరివర్తన యొక్క సారాంశం గురించి వ్రాశారు. మూడు పుస్తకాలు – 'ఫోర్జింగ్ ది షీల్డ్', 'ది షీల్డ్ అండ్ ది సోర్డ్' మరియు 'విల్డింగ్ ఆఫ్ అథారిటీ ఇన్ ఎమర్జింగ్ కంట్రీస్".

ఈ కార్యక్రమానికి మాజీ చీఫ్ జనరల్ జెజె సింగ్ (రిటైర్డ్), జనరల్ దీపక్ కపూర్ (రిటైర్డ్) మరియు జనరల్ ఎంఎం నరవాణే (రిటైర్డ్) సహా పెద్ద సంఖ్యలో ప్రముఖులు హాజరయ్యారు.

పెద్ద సంఖ్యలో సీనియర్ అధికారులు, అనుభవజ్ఞులు మరియు పౌర ప్రముఖులు కూడా హాజరయ్యారు. భారత సైన్యం చరిత్రలో చెరగని ముద్ర వేసిన లెఫ్టినెంట్ జనరల్ పిఎస్ భగత్ వారసత్వం నుండి స్ఫూర్తి పొందేందుకు ఈ కార్యక్రమం జరిగింది.

ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకున్న మన్మోహన్ సింగ్, హమీద్ అన్సారీ



న్యూఢిల్లీ, మే 18 :లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి నాలుగు దశల పోలింగ్ పూర్తి కాగా మిగిలిన మూడు దశల ఓటింగ్‌కు సంబంధించిన ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నెల 25న ఢిల్లీలో ఆరో దశ పోలింగ్ జరగనుంది. ఈసారి ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఢిల్లీలోని ఎన్నికల సంఘం 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి నుంచే ఓటు వేసే విధానాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా, శుక్రవారం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, ఆయన భార్య గురుశరణ్ కౌర్ న్యూఢిల్లీ లోక్‌సభ స్థానానికి తమ ఇంటి నుంచే ఓటు వేశారు.

జిల్లా ఎన్నికల కార్యాలయ అధికారులు ఆయన ఇంటికి వెళ్లి ఓటింగ్ నిర్వహించారు. మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ ఇంటికి కూడా ఎన్నికల అధికారులు చేరుకున్నారు. అతనూ ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఢిల్లీ ప్రధాన ఎన్నికల కార్యాలయం పార్లమెంటరీ నియోజకవర్గాల్లో సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల కోసం హోమ్ ఓటింగ్ సదుపాయాన్ని ప్రారంభించింది. ఈ సదుపాయం మే 24 వరకు కొనసాగుతుంది.

ఢిల్లీలో 5,472 మంది వృద్ధులు, దివ్యాంగ ఓటర్లు ఉన్నారు. వారు ఇంటి నుంచే ఓటేసేందుకు ఫారం 12డిని నింపారు. దీంతో వారి ఇళ్ల వద్దకు వెళ్లి ఓట్లను సేకరిస్తున్నారు.

కర్తవ్య మార్గంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం -2024కి వినియోగదారుల వ్యవహారాల శాఖ కౌంట్‌డౌన్ ఈవెంట్‌ను నిర్వహిస్తోంది



న్యూఢిల్లీ, మే 18 :అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్ (DoCA) ఈరోజు న్యూఢిల్లీలోని కృషి భవన్ సమీపంలోని కర్తవ్య మార్గంలో కౌంట్‌డౌన్ ఈవెంట్ (ప్రీ యోగా సెషన్) నిర్వహించింది. ఈ సెషన్‌లో, మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా (MDNIY) నుండి యోగా శిక్షకుడు మరియు ప్రదర్శనకర్త మార్గదర్శకత్వంలో సెక్రటరీ, శ్రీమతి నిధి ఖరేతో పాటు డిపార్ట్‌మెంట్ అధికారులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. బోధకుడు వివిధ రకాల యోగా భంగిమలు (ఆసనాలు), శ్వాస వ్యాయామాలు (ప్రాణాయామం) మరియు ధ్యాన పద్ధతులపై దృష్టి సారించారు, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో వారి పాత్రను నొక్కి చెప్పారు. కర్తవ్య మార్గం యొక్క నిర్మలమైన వాతావరణం ఈవెంట్‌కు సరైన నేపథ్యాన్ని అందించింది, పాల్గొనేవారిలో శాంతి భావాన్ని పెంపొందించింది. ఈ కౌంట్‌డౌన్ చొరవ రోజువారీ జీవితంలో యోగాను చేర్చడం యొక్క ప్రాముఖ్యతను విస్తృతం చేయడానికి రూపొందించబడింది, సమగ్ర అభివృద్ధి మరియు శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరినీ అందులో నిమగ్నమయ్యేలా ప్రోత్సహిస్తుంది.

ఈ కార్యక్రమం సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారించిన డైనమిక్ యోగా అభ్యాసాలను ప్రదర్శించింది. ఇది యోగా యొక్క సార్వత్రిక ఆకర్షణ మరియు ఆధునిక నవాళ్లను ఎదుర్కోవడంలో దాని కొనసాగుతున్న ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. పురాతన భారతీయ సంప్రదాయంలో మూలాలు ఉన్నందున, యోగా శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యంపై ప్రయోజనకరమైన ప్రభావాలకు గుర్తించబడింది.

ఆమె ముగింపు వ్యాఖ్యలలో, MDNIY నుండి యోగా శిక్షకుడు మరియు ప్రదర్శనకర్త వారి అమూల్యమైన మార్గదర్శకత్వం మరియు నైపుణ్యం కోసం కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు. సమతుల్యమైన మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని సాధించడానికి యోగాను ఒక సాధనంగా ప్రోత్సహించడానికి డిపార్ట్‌మెంట్ అంకితభావాన్ని ఆమె పునరుద్ఘాటించారు, ప్రతి ఒక్కరూ యోగాను వారి రోజువారీ జీవితంలో చేర్చుకోవాలని కోరారు.

నేరం రుజువైతే ప్రజ్వల్‌పై చర్యలు తీసుకోండి.. దేవె గౌడ

న్యూఢిల్లీ, మే 18 : కర్ణాటకలో జేడీఎస్ ఎంపీ, మాజీ ప్రధాని దేవె గౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణ సెక్స్ స్కాండల్ కేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నేడు 92వ పుట్టినరోజు జరుపుకుంటున్న దేవెగౌడ తన మనవడు ప్రజ్వల్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలపై తొలిసారి స్పందించారు. నేరం రుజువైతే ప్రజ్వల్‌పై చర్యలు తీసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. అయితే, లైంగిక వేధింపులు, మహిళ కిడ్నాప్ ఆరోపణలు ఎదుర్కొంటున్న తన కుమారుడు జేడీఎస్ ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణపై మాత్రం తప్పుడు కేసులు పెట్టారని మాజీ ప్రధాని ఆరోపించారు.

'ఈ కేసు కోర్టు పరిధిలో ఉన్నందున దీనిపై నేను మాట్లాడదల్చుకోలేదు. ప్రజ్వల్ రేవణ్ణ విదేశాలకు వెళ్లిపోయాడు. నేరం రుజువైతే ప్రజ్వల్‌పై చర్యలు తీసుకోవడానికి మా నుంచి ఎలాంటి అభ్యంతరం లేదు. బాధిత మహిళలకు న్యాయం జరగాలి. నష్ట పరిహారం అందించాలి. నా కొడుకు హెచ్‌డీ రేవణ్ణపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అందరూ చూశారు. ఆయనకు కోర్టు బెయిల్ ఇచ్చింది' అని దేవె గౌడ అన్నారు.

ఈ కేసు గురించి హెచ్‌డి కుమారస్వామి తమ కుటుంబం మొత్తం తరపున మాట్లాడారని దేవె గౌడ తెలిపారు. జరిగినదంతా పరిశీలిస్తే తమ కుటుంబం పరువు తీసేందుకు, రాజకీయంగా దెబ్బతీసేందుకు కుట్ర జరిగినట్లు అనిపిస్తోందన్నారు. ఈ కుట్రలో చాలా మంది ప్రమేయం ఉందని వారి పేర్లను ప్రస్తావించదల్చుకోలేదని దేవె గౌడ పేర్కొన్నారు. ఎవరి ప్రమేయం ఉన్నా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. 'దేవరాజే గౌడ ఏం మాట్లాడారో మీడియాలో చూశాం. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కుమారస్వామి వీటన్నింటిపై చురుగ్గా స్పందిస్తున్నారు. అన్ని విషయాలపై ఆయనే మాట్లాడతారు. ఈ సమయంలో నేను ఏమీ వ్యాఖ్యానించలేను' అని దేవె గౌడ అన్నారు.

పోటెత్తిన భక్తులు..దర్శనానికి 24 గంటల సమయం

తిరుపతి, మే 18 :తిరుమలలో భక్తులు కిక్కిరిపోయారు. రెండు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల భక్తులు భారీగా తరలివస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల కొండకు చేరుకుంటున్నారు.రాజకీయ సినీ ప్రముఖులు సైతం శ్రీవారి సేవలో పాల్గొంటున్నారు. దీంతో దర్శన క్యూ లైన్లన్నీ నిండిపోతున్నాయి. ప్రత్యేక దర్శనం క్యూలైన్లలోనూ భక్తులు బారులు తీరుతున్నారు.

సర్వదర్శనం టికెట్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనం 24 గంటలు పడుతోంది. కాగా, తిరుమల పద్మావతి పరిణయోత్సవాలు రెండోరోజుకు చేరుకున్నాయి.. ఇవాళ గరుడ వాహనంపై ఉరేగింపుగా నారాయణగిరి ఉద్యానవనానికి చేరుకోనున్నారు శ్రీవారు.. ఈ నేపథ్యంలో.. ఇవాళ ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలు రద్దు చేస్తున్నట్టు టీటీడీ ప్రకటించింది.. మరోవైపు తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది.. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్టుమెంట్లు నిండి.. వెలుపల క్యూ లైనులో పెద్ద సంఖ్యల్లో వేచిఉన్నారు భక్తులు.. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతుంది.. మరోవైపు.. నిన్న శ్రీవారిని 71,510 మంది భక్తులు దర్శించుకున్నారు.. 43,199 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు.. హుండీ ఆదాయం రూ. 3.63 కోట్లుగా పేర్కొంది టీటీడీ.

ఎన్నికల దుష్ప్రవర్తనలను తనిఖీ చేయడానికి మరియు స్వచ్ఛమైన ఎన్నికలను అమలు చేయడానికి పౌరులు ఇఅతో పెద్ద ఎత్తున చేరారు

న్యూఢిల్లీ, మే 18 :2024 లోక్‌సభ ఎన్నికలలో, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను ఫ్లాగ్ చేయడానికి భారత ఎన్నికల సంఘం యొక్క ఇఎఎఉఎఒ యాప్ ప్రజల చేతుల్లో అత్యంత ప్రభావవంతమైన సాధనంగా ఉద్భవించింది. సార్వత్రిక ఎన్నికలు 2024 ప్రకటించినప్పటి నుండి, ఈ యాప్ ద్వారా మే 15, 2024 నాటికి 4.24 లక్షల ఫిర్యాదులు అందాయి. వీటిలో 4,23,908 ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయి మరియు మిగిలిన 409 కేసులు ప్రాసెస్‌లో ఉన్నాయి. దాదాపు 89% ఫిర్యాదులు 100 నిమిషాల టైమ్‌లైన్‌లో పరిష్కరించబడ్డాయి, ఇఅఎ హామీని దృఢంగా ఉంచింది.

ప్రముఖ కవి, రచయిత,
చిత్ర కారులు
శీలా వీర్రాజు గారి
ద్వితీయ వర్ధంతి

శీలావీ రెండు పుస్తకాల
ఆవిష్కరణ

22-4-1939
1 - 6 -2022

శీలావీ పేరిట ఒక కవికీ,
ఒక ఆర్టిస్టు కి అవార్డులు

నిర్వహణ :
శ్రీమతి శీలా సుభద్రాదేవి
అధ్యక్షులు
శీలావీ కవిత్వ చిత్ర
కళా వేదిక

1 జూన్ 2024 సా. 5-30 కి
రవీంద్రభారతి మినీహాల్ లో
వివరాలు త్వరలో...

ఉక్కు మంత్రిత్వ శాఖ "ఉక్కు సెక్టార్‌లో సుస్థిరతను ఫోర్జింగ్ చేయడం"పై జాతీయ వర్క్‌షాప్

న్యూఢిల్లీ, మే 18 :ఉక్కు మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో "ఉక్కు రంగంలో సుస్థిరతని ఫోర్జింగ్ చేయడం" అనే అంశంపై జాతీయ వర్క్‌షాప్‌ను నిర్వహించింది. వర్క్‌షాప్ ఉక్కు పరిశ్రమలో సుస్థిర పద్ధతులను నడిపించడం ద్వారా ఉక్కు రంగంలోని ముఖ్యమైన సమస్యలపై స్టేక్‌హోల్డర్‌లతో నిమగ్నమై స్థిరమైన పద్ధతులు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు మరియు సవాళ్లను తగ్గించడానికి సాధనాలపై దృష్టి పెట్టింది. ప్రారంభ సెషన్‌లో ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ నాగేంద్ర నాథ్ సిన్హా, శ్రీమతి లీనా నందన్, పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (MoEFCC),, ఉక్కు & PSUల మంత్రిత్వ శాఖ అధికారులు, నిపుణులు ఉక్కు రంగానికి చెందిన ఇతర వాటాదారులు పాల్గొన్నారు.

ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ నాగేంద్ర నాథ్ సిన్హా ప్రారంభ సెషన్‌లో ప్రసంగిస్తూ, ఈ వర్క్‌షాప్ ఒక ముఖ్యమైన చొరవ అని మరియు సుస్థిరతను పరిష్కరించేందుకు ఉక్కు మంత్రిత్వ శాఖ ఓనీఇఈఅఅ మరియు జెఎఎ ఆయోగ్‌తో సహా ఇతర మంత్రిత్వ శాఖలతో చేస్తున్న సంభాషణ యొక్క కొనసాగింపు అని అన్నారు. ఉక్కు రంగానికి చెందినది.

పెరుగుతున్న డిమాండ్ మధ్య పెరుగుతున్న కర్బన ఉద్గారాల సవాలును ప్రస్తావిస్తూ, భారతదేశం యొక్క ప్రతి టన్ను ముడి ఉక్కు ఉద్గారాలు ప్రపంచ సగటు కంటే 25% ఎక్కువగా ఉన్నాయని మరియు సహజవాయువు లేకపోవడం, అందుబాటులో ఉన్న నాణ్యత వంటి అంశాల కారణంగా శ్రీ సిన్హా ఎత్తి చూపారు. ఇనుప ధాతువు, డైరెక్ట్ రిడ్యూస్డ్ ఐరన్ ప్రక్రియలలో ఉపయోగం కోసం శుద్ధీకరణ అవసరం మరియు స్క్రాప్ యొక్క పరిమిత లభ్యత, దేశీయ స్క్రాప్ ఉత్పత్తి 20-25 మిలియన్ టన్నులు మాత్రమే.

ఈ సవాళ్లను పరిష్కరించడానికి, గనుల మంత్రిత్వ శాఖ మరియు పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖతో కూడిన టాస్క్‌ఫోర్స్ యొక్క కొనసాగుతున్న ప్రయత్నాలను శ్రీ సిన్హా ప్రస్తావించారు, ఇది ఉక్కు తయారీకి అనుకూలతను మెరుగుపరచడానికి తక్కువ-గ్రేడ్ ఇనుప ఖనిజం యొక్క శుద్ధీకరణను ప్రోత్సహించడంపై దృష్టి సారించింది. స్క్రాప్ లభ్యతను ప్రభావితం చేసే చారిత్రక అంశాలను కూడా ఆయన చర్చించారు మరియు పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన ఆటో రంగానికి విస్తరించిన ఉత్పత్తిదారు బాధ్యత వంటి విధానాలు వాహన స్క్రాప్ లభ్యతను పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నాయని, అయితే పారిశ్రామిక మరియు నిర్మాణ రంగాలు అధిక ఉక్కు వినియోగం కొనసాగుతుంది.

లండన్‌లోని లూటన్ ఎయిర్‌పోర్టులో దిగిన సీఎం జగన్

అమరావతి, మే 18 : విదేశీ పర్యటనలో భాగంగా ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శనివారం లండన్ కు చేరుకున్నారు. నిన్న రాత్రి ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి బయలు దేరిన జగన్ దంపతులు ఉదయం లండన్‌లోని లూటన్ ఎయిర్‌పోరు లో దిగారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులు జగన్‌కు స్వాగతం పలికారు.

ఎయిర్‌పోర్టు వద్ద జగన్ అభిమానులు ఆయన కరచాలనం చేసి సెల్ఫీలు దిగారు. ఏపీలో ఎన్నికలు జరిగిన తరువాత వైఎస్ జగన్ సీబీఐ కోర్టు అనుమతితో విదేశాల్లో పర్యటిస్తున్నారు. ఈనెల 31 వ తేదీ వరకు ఆయన లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ దేశాల్లో పర్యటించనున్నారు. విజయవాడలో జగన్‌కు మంత్రులు జోగి రమేష్, కొట్టు సత్యనారాయణ, ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ విప్‌లు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, సామినేని ఉదయభాను, ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, మొండితోక అరుణ్ కుమార్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డిలు సెండాఫ్ ఇచ్చారు.

నల్లమల ఎకో టూరిజం ప్రాజెక్ట్ తక్షణమే ఆపాలి

- నిర్ణయంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి.-

- ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి.

హైదరాబాద్ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);; ఏకో టూరిజం పేరుతో నల్లమల అడవిని గాయం చేయడం మానుకోవాలని, తక్షణమే ఆ నిర్ణయాన్ని మానుకోవాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఇప్పటికే అడవులు కుచించుకు పోయి పచ్చదనం కనుమరుగై అనేక సమస్యలు ఎదురవుతున్నా ప్రభుత్వం ఏకో టూరిజం పేరుతో ముందుకు పోవడం పర్యావరణం పట్ల తన నిర్లక్ష్య వైఖరి తెలియజేస్తుందన్నారు. తాజా ప్రభుత్వ నిర్ణయం నల్లమలలో జీవవైవిధ్యాన్ని కూడా ధ్వంసం చేస్తుందని కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య, జాతీయ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. నిన్నగాక మొన్న కరోనా విపత్తు చూసి కూడా అడవుల మనుగడ నష్టానికి పూనుకోవడం బాధాకరమన్నారు. ఒకపక్క ఐక్య రాజ్యసమితి పర్యావరణ పరిరక్షణ కోసం మొత్తుకుంటున్నా దానికి భిన్నంగా ప్రభుత్వం ఇలాంటి ఆలోచన చేయడం సామాజిక భద్రత కంటే వ్యాపార దృక్పథం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అంతేగాక ఎన్టి సిఏ (నేషనల్ టైగర్స్ కన్సర్వేషన్ ఆథారిటీ), నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు, జాతీయ పర్యావరణ -అటవీ అనుమతులు లేకుండా, చట్టంలో లొసుగులతో స్థానిక తెగలతో తీర్మాణం చేసుకొని ముందుకు పోవడం పర్యావరణ సమస్యను మరింత జఠిలం చేయడమే అవుతుందని వారు విమర్శించారు. దశాబ్దాలుగా ప్రకృతి పగబడుతున్నా పట్టించుకోకుండా . ...నల్లమల అడవిలోని సలేశ్వరం ఆలయ భక్తుల పేరుతో సమాజానికి మరణశాసనాన్ని లిఖించవద్దని, ప్రభుత్వానికి, అటవీ శాఖకు వారు విజ్ఞప్తి చేశారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాజ్యసభ ఎంపీ సుధామూర్తి

తిరుపతి, మే 18 : కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రముఖ రచయిత్రి, విద్యావేత్త, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి దర్శించుకున్నారు. శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు.

ఉదయం ఆలయానికి చేరుకున్న సుధామూర్తికి తితిదే అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల సుధామూర్తి మాట్లాడారు. స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాజ్యసభ సభ్యురాలిగా దేశానికి సేవ చేయడానికి తన స్థాయికి తగిన కృషి చేస్తానన్నారు.

2024 లోక్‌సభ ఎన్నికల 6వ దశలో 8 రాష్ట్రాలు/యూటీలలో 889 మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయనున్నారు

న్యూఢిల్లీ, మే 18 :2024 లోక్‌సభ ఎన్నికల ఫేజ్-6లో 8 రాష్ట్రాలు/యూటీల నుండి 889 మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. ఇందులో జమ్మూ మరియు కాశ్మీర్‌లోని 3-అనంతనాగ్-రాజౌరీ ఖఅలో వాయిదా పడిన పోల్ కోసం 20 మంది అభ్యర్థులు ఉన్నారు.

ఈ దశలో ఎన్నికలకు వెళ్లే 7 రాష్ట్రాలు/యూటీలలోని 57 పీసీల కోసం మొత్తం 1978 నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 07 రాష్ట్రాలు/యూటీలు (ఖఅ 3- జమ్మూ ఉ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ -రాజౌరీ లో వాయిదా వేసిన పోల్ మినహా) దశ 6 కోసం నామినేషన్‌లను దాఖలు చేయడానికి చివరి తేదీ మే 06, 2024. దాఖలు చేసిన అన్ని నామినేషన్ల పరిశీలన తర్వాత, 900 నామినేషన్లు కనుగొనబడ్డాయి చెల్లుబాటు అవుతుంది. 3-అనంతనాగ్-రాజౌరిలో, ఫేజ్ 3లో మొత్తం 28 నామినేషన్లు దాఖలయ్యాయి మరియు 21 నామినేషన్లు చెల్లుబాటు అయ్యేవిగా గుర్తించబడ్డాయి.

ఇండిపెండెంట్ అభ్యర్థి కోడిరెక్క ఉమా శంకర్

ఖమ్మం, మే 18 :(నేటినిజం ప్రతినిధి): - బయో డేటా: విద్యావంతుడు, తెలంగాణ ఉద్యమకారుడు కోడిరెక్క ఉమా శంకర్, కోడిరెక్క వెంకన్న-పద్మ దంపతుల కుమారుడు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం బి.చందుపట్ల గ్రామ నివాసి. స్వస్థలం సూర్యాపేట జిల్లా అయినప్పటికీ జననం, విద్యాభ్యాసం, ఉద్యోగ రీత్యా ఖమ్మం జిల్లాలో స్థిరపడ్డారు.

విద్యాభ్యాసం-ఫిజిక్స్ సబ్జెక్టు నందు మాస్టర్ డిగ్రీలో పట్టభద్రులు గణిత శాస్త్రం, ఫిజికల్ సైన్స్ నందు బి.ఎడ్ పూర్తి చేసినారు.

సోషల్ వర్క్ నందు మాస్టర్ డిగ్రీలో సైతం పట్టభద్రులు.

రాజకీయ ప్రస్థానం-

2008లోక్ సత్తా పార్టీలో చేరిక యువ సత్తా జిల్లా కార్యదర్శి, ఖమ్మం నగర లోక్ సత్తా ప్రధాన కార్యదర్శి,

2009లో తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా కేసీఆర్ సమక్షంలో తెరాసలో చేరిక. 2010లో తెరాస యువజన విభాగం ఖమ్మం నియోజకవర్గ అధ్యక్షునిగా, 2018 తెరాస ఖమ్మం నగర ఎస్సీ సెల్ కార్యనిర్వహక సభ్యునిగా, 2019-2021 తెలంగాణ లెక్చరర్స్ ఫోరం (టి.ఎల్.ఎఫ్) ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు, 2023 ప్రస్తుతం తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు,సామాజిక సేవా కార్యక్రమాలు.

2020-2023 యువజన సంఘాల సమితి(రిజస్టర్డ్ సంఘాల) జిల్లా అధ్యక్షులు. 2019-ప్రస్తుతం తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ చైర్మన్. 2009 నుండి ప్రైవేట్ కళాశాల ఫిజిక్స్ అధ్యాపకునిగా, 2017-2020 ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్(పి.ఓ) కాకతీయ యూనిర్సిటీ అనుబంధ కళాశాలలు. 2021-2022 నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ నుండి ఉత్తమ జిల్లా యువజన సంఘం (టి.జి.వై.ఏ) అవార్డు గ్రహీత.

ప్రైవేట్ అధ్యాపకులు, ఉపాధ్యాయుల ప్రతినిధిగా మేనిఫెస్టో

ప్రైవేట్ అధ్యాపకులు ఉపాధ్యాయు లు దుర్భర జీవితాలు గడుపుతున్న కారణంగా వారి సంక్షేమానికి పెద్దపీట. ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు (లేదా) కార్పోరేషన్ ఏర్పాటు. ఇల్లు లేని నిరుపేద అధ్యాపకులకు వసతి సౌకర్యం. ప్రైవేట్ అధ్యాపకులకు ఆరోగ్య మిత్ర పేరుతో ఉచిత వైద్యం.

ప్రైవేట్ అధ్యాపకుల పిల్లలకు అన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్య కోసం పట్టు. ఆరోగ్యం సహకరించక వృత్తి వదిలేసిన అధ్యాపకులకు జీవన భృతి. ప్రమాదవశాత్తు మరణించిన ప్రైవేట్ అధ్యాపకులకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వ ఆర్థిక సాయం. నిరుద్యోగ భృతి కై గలమెత్తి సాధించేవరకు పట్టు విడువను అని ప్రమాణం చేస్తున్న, నిరుద్యోగ యువతకు 2లక్షల ఉద్యోగాల కోసం పొరటానికైన సిద్ధం.

రైతుల పట్ల సానుకూల నిర్ణయాలు తీసుకోవాలి : వినోద్ కుమార్

హైదరాబాద్, మే 18 :సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే కేబినెట్ సమావేశంలో రైతుల పట్ల సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నట్లు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.

సాయంత్రం జరిగే కేబినెట్‌లోనైనా రైతుల గురించి మంచి నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాం. రైతుబంధు పథకం గురించి చర్చించాలి. ప్రధానితో సహా చాలా మంది రైతుబంధు పథకాన్ని స్వాగతించారు. పీఎం కిసాన్ పథకానికి స్ఫూర్తి రైతుబంధు అని పేర్కొన్నారు. పంట కోతల తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుబంధు ఇచ్చింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు రైతు భరోసా అమలు కాలేదు. రైతుభరోసా అమలు చేసి ఎకరాకు రూ. 15 వేలు ఇవ్వాలి. రైతుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నానని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

వరి పండించిన రైతులకు రూ. 500 బోనస్ ఇవ్వాలి. బోనస్‌ను బోగస్‌గా మార్చకండి. నిన్న బీఆర్ఎస్ చేసిన నిరసనలకు మంచి స్పందన వచ్చింది. బోనస్, మద్దతు ధర విషయంలో రేవంత్ రెడ్డి మాట తప్పారు. మీరు ముందే చెబితే డిపాజిట్ కూడా రాకపోవు. అకాల వర్షాలతో ధాన్యం తడిసింది. వరి ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వాలి. రైతుల క్వింటాల్ ధాన్యం రూ. 1800కే అమ్ముకుంటున్నారు. కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి అని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎంపీ అభ్యర్థి నీలం మధు

తిరుపతి, మే 18 :, ప్రభన్యూస్ః తిరుమల వెంకటేశ్వర స్వామిని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు దర్శించుకున్నారు. మెట్ల మార్గం ద్వారా కాలినడకన తిరుమల చేరుకున్న నీలం మధు ఉదయం విఐపి బ్రేక్ దర్శనం ద్వారా వెంకటేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా దేవదేవుడు శ్రీనివాసుడు ఆశీస్సులతో మెదక్ పార్లమెంట్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

పంచకట్టు-పుష్పాలంకరణ వేడుకలో కాంగ్రెస్ నేతలు

ఖమ్మం, మే 18 :(నేటినిజం ప్రతినిధి): కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామానికి చెందిన దేరంగుల ఆదినారాయణ-స్వప్న దంపతుల కుమారుడు,కుమార్తె స్వరాజ్-సింధుల పంచకట్టు, పుష్పాలంకరణ వేడుక కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన వైరా నియోజకవర్గ ఆత్మకమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాయల పుల్లయ్య, పొదిల హరినాథ్, మిట్టపల్లి శ్రీను, ముప్పుడీ జనార్దన్, గడల నరేంద్ర నాయుడు, బండి లక్ష్మినారాయణ, చల్లా నరసింహారావు, శంకర్ నాయక్, అజయ్, వీరబాబు, స్వామి తదితరులున్నారు.

రహదారులపై నీరు ఆగొద్దు.. బల్దియా కమిషనర్ రోనాల్డ్ రాస్

హైదరాబాద్, మే 18 : శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ పర్యటించారు. గచ్చిబౌలి బయోడైవర్సిటీ జంక్షన్, మాదాపూర్ ప్రధాన రహదారి తదితర ప్రాంతాల్లోని వాటర్ లాగింగ్ పాయింట్లను ఆయన వెస్ట్‌జోన్ కమిషనర్ స్నేహశబరీష్‌తో కలిసి పరిశీలించారు.

ఐటీ కారిడార్ ప్రాంతంలో వర్షానికి రహదారులపై నీరు నిలిచి.. తీవ్ర ట్రాఫిక్ జామ్‌కు కారణమవుతున్నదని, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను అదేశించారు. కాగా, హైదరాబాద్ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి పనులను చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. రాబోయే 6 నెలలకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో ఆయన సమీక్షించారు.

ఓటర్లను మోదీ రెచ్చగొడుతున్నారు.. ఈసీ చర్యలు తీసుకోవాలి: ఖర్గే

ముంబై, న్యూఢిల్లీ, మే 18 : ప్రధాని నరేంద్ర మోదీ ఓటర్లను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. భారత కూటమి అధికారంలోకి వస్తే రామ మందిరంపై బుల్డోజర్ నడుపుతారన్న మోదీ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ (ఈసీ) చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం మహారాష్ట్రలోని ముంబైలో 'ఇండియా' బ్లాక్ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఎన్సీపీ (శరద్) చీఫ్ శరద్ పవార్, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రేతో కలిసి మీడియాతో ఖర్గే మాట్లాడారు. ప్రధాని మోదీ ఓటర్లను రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. 'మేం ఇప్పటి వరకు బుల్డోజర్లు వాడలేదు. ప్రధాని స్వయంగా చేస్తున్నారు. ప్రజలను రెచ్చగొడుతున్నారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేసే వారిపై ఈసీ చర్యలు తీసుకోవాలి. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజ్యాంగం ప్రకారం అన్నింటికీ రక్షణ కల్పిస్తాం. మేం రాజ్యాంగాన్ని అనుసరిస్తాం' అని అన్నారు.

కాగా, మహారాష్ట్రలో నిజమైన పార్టీలకు కాకుండా బీజేపీకి మద్దతు ఇచ్చే వర్గాలకు పార్టీ గుర్తులను ఈసీ కేటాయించడాన్ని మల్లికార్జున్ ఖర్గే తప్పుపట్టారు. ద్రోహం, కుట్రల ఆధారంగా మహారాష్ట్రలో అక్రమంగా 'మహాయుతి' ప్రభుత్వం ఏర్పడిందని విమర్శించారు. ప్రధాని మోదీ స్వయంగా మద్దతు ఇచ్చారని, ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో చీలిక తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఖర్గే ఆరోపించారు.

కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లో భారీ అగ్నిప్రమాదం.. తప్పించుకునేందుకు పైపులెక్కిన విద్యార్థులు

న్యూఢిల్లీ, మే 18 : కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. దీంతో మంటల నుంచి తప్పించుకునేందుకు విద్యార్థులు ప్రయత్నించారు. పైపుల ద్వారా బిల్డింగ్ పైనుంచి కిందకు దిగారు. ఈ క్రమంలో ఒక విద్యార్థిని జారి పడటంతో గాయపడింది. అసోంలోని కాచర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం మధ్యాహ్నం సిల్చార్ పట్టణంలోని కంప్యూటర్ శిక్షణా సంస్థలో అగ్ని ప్రమాదం జరిగింది. షిల్లాంగ్‌పట్టి ప్రాంతంలోని బిల్డింగ్ నాలుగో అంతస్తులో మంటలు చెలరేగాయి. దీంతో ఏడు ఫైర్ ఇంజిన్లు అక్కడకు చేరుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఆ బిల్డింగ్‌లో ఉన్న వారిని కాపాడారు.

కాగా, కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన కొందరు విద్యార్థులు మంటల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. పైపులను పట్టుకుని కిందకు దిగారు. అయితే అదుపుతప్పిన ఒక విద్యార్థిని జారి పడటంతో ఆమెకు గాయాలయ్యాయి. చికిత్స కోసం హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ గుమిగూడిన జనాన్ని పోలీసులు పంపివేశారు. పరిస్థితి అదుపులో ఉందని పోలీస్ అధికారి తెలిపారు.

అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో సిట్ విచారణ షురూ

-ఈసీ ఆదేశాలతో ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వం
-14 మందితో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటు
-తాడిపత్రి, తిరుపతి, పల్నాడు, మాచర్ల,
-జమ్మలమడుగు, నరసరావుపేట, చంద్రగిరిలో
-సిట్ బృందాలు-ఘర్షణలపై వివరాల సేకరణ

అమరావతి, మే 18 :ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల రోజు, ఆ తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ ఎంక్వైరీ మొదలు పెట్టేసింది. సీనియర్ ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో 14 మంది సభ్యుల గల బృందం ఏర్పాటు అయ్యింది. ఇప్పటికే డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాను సిట్ చీఫ్ వినీత్ కలిశారు. ఏయే అంశాలపై దర్యాప్తు చేయాలన్న దానిపై డీటేల్స్ తీసుకున్నారు.

కాగా, ఐపీఎస్ అధికారి ఐజీ వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలో ఈ సిట్ పని చేయనున్నది. సిట్ సభ్యులుగా ఏసీబీ ఎస్పీ రమాదేవి, ఏసీబీ అడిషనల్ ఎస్పీ సౌమ్యలత, ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి, సీఐడీ డీఎస్పీ పి. శ్రీనివాసులు, ఏసీబీ డీఎస్పీ వి. శ్రీనివాసరావు, ఏసీబీ డీఎస్పీ రవి మనోహర, ఇన్ స్పెక్టర్లు భూషణం, కె. వెంకట్ రావు, రామకృష్ణ, జీఐ శ్రీనివాస్, మోయిన్, ఎన్. ప్రభాకర్ రావు, శివప్రసాద్ ఉన్నారు సీఈసీ ఆదేశాలతో ఏపీ ప్రభుత్వం సిట్ ను ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల తరువాత జరిగిన హింసాత్మక సంఘటనలపై సిట్ విచారణ జరపనున్నది. రెండురోజుల్లో ఈసీకి సిట్ నివేదిక ఇవ్వనున్నది.

సిట్‌లో 14 మంది సభ్యులు

శనివారం ఉదయం నుంచి సిట్ చీఫ్ వినీత్ నేతృత్వంలో 14 మంది సభ్యులు నాలుగు టీమ్‌గా ఏర్పడ్డా యి. ఆయా టీమ్‌లు అనంపురంలోని తాడిపత్రి, తిరుపతిలోని చంద్రగిరి, పల్నాడులోని మాచర్ల, గురజాల, నరసరావుపేట ప్రాంతాల్లోని పర్యటిస్తున్నాయి. అల్లర్ల సందర్భంగా నమోదైన ఎఫ్ఐఆర్‌లు, డీటేల్స్‌ను తొలుత పరిశీలించాయి. గురజాల నియోజకవర్గంలో వందకు పైగా కేసులు, 192 మందిపై ఎఫ్ఐఆర్ నవోదు చేశారు పోలీసులు. నరసరావుపేట నియోజకవర్గంలో 20 పైగా కేసు, 60 మంది నిందితులను గుర్తించారు. వీలైతే కొన్ని సెక్షన్లు కూడా జోడించే అవకాశం ఉందని అంటున్నారు కొంతమంది అధికారులు. బాధితులైన కొందరు పోలీసులు, రాజకీయ పార్టీల కార్యకర్తల నుంచి సమాచారం తీసుకోనున్నారు. లభించిన ఆధారాలతో ప్రాథమిక నివేదికను ఎన్నికల సంఘానికి ఆదివారం ఇవ్వనుంది సిట్.

అల్లర్లతో సంబంధం ఉన్న లీడర్ల అరెస్టు..

ఇదిలావుండగా అల్లర్లతో సంబంధ ఉన్న కొందరు రాజకీయ నేతలను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులపైనా చర్యలు తీసుకునే ఛాన్స్ ఉందంటున్నాయి పోలీస్ వర్గాలు. సిట్ ఇచ్చే ప్రాథమిక నివేదిక పరిశీలించాక ముందుకు ఎలా వెళ్లాలనేది ఎన్నికల సంఘం కీలక సూచనలు ఇవ్వనుంది. ఇంకా లోతుగా విచారణ చేస్తారా ప్రాథమిక నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారా అనేది సస్పెన్స్‌గా మారింది.

ప్రెసిడెంట్ ఎయిర్ ఫోర్స్ ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా ఉమీద్ నికేతన్ ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, మే 18 :శ్రీమతి నీతా చౌదరి, ప్రెసిడెంట్ ఎయిర్ ఫోర్స్ ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ 17 మే 24న బేస్ రిపేర్ డిపో ఎయిర్ ఫోర్స్ పాలెం సందర్శించి ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం అధునాతన థెరపీ సెంటర్ ఉమీద్ నికేతన్‌ని ప్రారంభించారు. శ్రీమతి నీతా చౌదరి మరియు ఇతర గౌరవనీయ ప్రముఖులను ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్, డిపో మరియు వింగ్ కమాండర్ (శ్రీమతి) రీనా బహ్లా (రిటైర్డ్) ఎయిర్ ఫోర్స్ ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ (స్థానికం) ఎయిర్ కమోడోర్ హర్ష్ బహ్లా అందుకున్నారు. ఉమీద్ నికేతన్ అనేది ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు తమ ప్రత్యేక సామర్థ్యాలకు అనుగుణంగా వినోద కార్యక్రమాల ద్వారా ఆలోచించడం, ఎదగడం మరియు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవడం వంటి వాటిని పెంపొందించే వాతావరణాన్ని సృష్టించేందుకు ఉద్దేశించబడింది మరియు రూపొందించబడింది. ఇంద్రియ అన్వేషణ, స్పీచ్ థెరపీ నుండి అడాప్టివ్ స్పోర్ట్స్ మరియు ఇంటరాక్టివ్ లీనమయ్యే అనుభవం వరకు, ప్రత్యేక పిల్లల శారీరక, భావోద్వేగ మరియు సామాజిక శ్రేయస్సును ప్రోత్సహించడానికి రూపొందించిన విభిన్న శ్రేణి ప్రోగ్రామ్‌లను కేంద్రం అందిస్తుంది. ఉమీద్ నికేతన్ దాదాపు 55 మంది ప్రత్యేక సామర్థ్యం గల పిల్లలకు శిక్షణనిచ్చిన ప్రత్యేక అధ్యాపకుల బృందం సహాయం చేస్తుంది. ప్రారంభోత్సవం సముచితమైన రీతిలో జరిగింది మరియు దేశవ్యాప్తంగా ఉన్న ఎయిర్ ఫోర్స్ ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రాంతీయ అధ్యక్షుల ందరూ హాజరయ్యారు. అంతేకాకుండా, ఈ హృదయపూర్వక ప్రారంభోత్సవాన్ని చూసేందుకు ఢిల్లీ ప్రాంతానికి చెందిన సీనియర్ ఎయిర్ మార్షల్స్ జీవిత భాగస్వాములు కూడా హాజరయ్యారు. ఈ ప్రత్యేక కార్యక్రమం వైమానిక దళ కుటుంబాల సంక్షేమం కోసం సౌకర్యాలను మెరుగుపరచడానికి ఎంతః యొక్క కొనసాగుతున్న కట్టుబాట్లను నొక్కి చెబుతుంది.

రాయబరేలి నియోజకవర్గంలోని ఎలక్షన్‌కు సమీక్ష సమావేశంలో పాల్గొన్న మల్లు రవి

రాయబరేలి మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాయబరేలి నియోజకవర్గంలోని రాయబరేలి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ ఎలక్షన్ కు సంబంధించినటువంటి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఏ ఐ సి సి సెక్రటరీ నదీమ్ జావిద్ ,నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేసిన డాక్టర్ మల్లు రవి గారు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచకుల్ల రాజేష్ రెడ్డి , నాగర్కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి , గద్వాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతయ్య , నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీసెల్ చైర్మన్ గిరివర్ధన్ గౌడ్ , చందుగారు ఇర్ఫాన్ సిద్ధిక్ , మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

భూమి పుత్రుడు పుస్తకాన్ని ఆవిష్కరించిన కేసీఆర్

హైదరాబాద్, మే 18 : కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మరో ఉద్యమంకు శ్రీకారం చుట్టాలని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో యుద్ధం ఇంకా మిగిలే ఉందని వెల్లడించారు. ఉద్యమ శక్తులను మరోసారి పునరేకీకరణ చేసే కార్యాక్షేత్రానికి రూపకల్పన చేస్తున్నట్టు చెప్పారు. రాజకీయ, సామాజిక అంశాల్లో వచ్చిన మార్పులు, రాష్ట్ర ప్రగతి తదితర అంశాలపై తెలంగాణ ఉద్యమకారుడు గోసుల శ్రీనివాస్ యాదవ్ ఎడిటోరియల్ వ్యాసాలతో రూపకల్పన చేసిన సన్ ఆఫ్ ద సాయిల్.. భూమిపుత్రుడు పుస్తకాన్ని కేసీఆర్ శుక్రవారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పుస్తక రచయిత, బీఆర్ఎస్ అధినేత గోసుల శ్రీనివాస్ యాదవ్‌ను కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ ప్రగతిని సాధారణ శైలిలో, ప్రజలకు అర్థమయ్యేలా వివరించారని కొనియాడారు. త్వరలో ఉద్యమ రచయితలతో ఒక సమావేశం పెట్టుకుందామని, రచయితలకు అన్ని విధాలుగా తోడుగా ఉంటానని స్పష్టం చేశారు. రచయితలు ప్రజల పక్షాన ఉండాలని కేసీఆర్ ఈ సందర్భంగా సూచించారు.

తెలంగాణ మలిదశ ఉద్యమంలో బావ వ్యాప్తితో ఉద్యమం ఉదృతమైందని, మరోసారి కవులు కళాకారులు ఏకం కావలసిన అవసరాన్ని గుర్తు చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఇప్పటికి కాంగ్రెస్ సర్కారు తిరుగమన దిశగా ఆలోచించడాన్ని కెసిఆర్ తప్పు పట్టారు. కర్షకులు, కార్మికులు, నిరుద్యోగులు, వివిధ వర్గాలు కాంగ్రెస్‌తో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల తెలంగాణలో ప్రజలకు చిన్న ఇబ్బంది కలగకుండా చేశారని ఈ సందర్భంగా కేసీఆర్ తన పాలన మజిలీలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, గాదరి బాలమల్లు, శరత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

చేప మందు పంపిణీకి డేట్ ఫిక్స్

-జూన్ 8న చేప ప్రసాదం అందజేత
-నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాట్లు
-ప్రకటించిన బత్తిన కుటుంబ సభ్యులు

హైదరాబాద్, మే 18 :హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జూన్ 8 నుంచి చేప ప్రసాదం పంపిణీ జరగనుంది. దీనికి సంబంధించిన కీలక ప్రకటన ప్రసాదం పంపిణీదారు బత్తిన ఫ్యామిలీ చేసింది. ప్రతి సంవత్సరం మృగశిర కార్తె రోజు ఇచ్చే చేప ప్రసాదం ఇచ్చేందుకు ఈ ఏడాది కూడా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. జూన్ 8న ప్రసాదం పంపిణీ చేయనున్నట్టు ప్రకటించారు.

ఈ ప్రసాదం తింటే ఆస్తమా తగ్గుతుందని వేల మంది ప్రజలు నమ్ముతున్నారు. అందుకే ఈ ప్రసాదం ఎప్పుడెప్పుడు ఇస్తారా అని ఎదురు చూసే వాళ్ల సంఖ్య వేలల్లో ఉంటుంది. హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఈ చేప ప్రసాదం బత్తిని కుటుంబం పంపిణీ చేయనుంది. దీని కోసం ఇప్పటికే ప్రభుత్వ అనుమతి కూడా తీసుకున్నట్టు సమాచారం. ప్రసాదం తయారీ ప్రక్రియను కూడా ప్రారంభించారు. ఏటా మృగశిర కార్తె ప్రవేశించిన రోజున ఈ ప్రసాదం బతికి ఉన్న చేపలో పెట్టి పంపిణీ చేస్తుంటారు. ఈ ఏడాది జూన్ 8న మృగశిర కార్తె ప్రవేశిస్తోంది. ఆరోజు చేప ప్రసాదం పంపిణీ చేయబోతున్నట్టు బత్తిన అనురీత్‌గౌడ్, గౌరీ శంకర్ గౌడ్‌లు వెల్లడించారు. చేపతో ప్రసాదం మింగడం ఇష్టం లేనివారికి బెల్లంతో అందజేస్తామన్నారు. ఈ ప్రసాదం స్వీకరించడానికి ముందు రెండు గంటలు, తర్వాత గంట సేపు ఎలాంటి ఆహారం, నీళ్లు తీసుకోరాదని సూచించారు.

చేప ప్రసాదం పంపిణీలో భాగంగా పంపిణీకి ముందు రోజుల ప్రత్యేక పూజలు చేస్తారు. ఏటా చేసినట్టుగానే ఈసారి కూడా సత్యనారాయణ స్వామి వ్రతం, తర్వాత భావి పూజచేసిన తర్వాత ప్రసాదం తయారీ ప్రక్రియ పూర్తి చేస్తారు. తర్వాత రోజు జూన్ 8 నుంచి పంపిణీ ప్రారంభిస్తారు. పలు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది వచ్చే అవకాశం ఉండటంతో పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

విశాఖలో ఎన్నికల స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించిన సీఈవో ఎంకె మీనా

అమరావతి, మే 18 :రాష్ట్ర ఎన్నికల అధికారి ఎంకె మీనా శనివారం విశాఖలోని స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించారు. ఈ నెల 13న జరిగిన పోలింగ్ అనంతరం విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఈవీఎం యంత్రాలను ఏయూలో భద్రపరిచారు. ఈ సందర్భంగా సీఈవో స్ట్రాంగ్‌రూం లను అధికాంశలతో కలిసి పరిశీలించి అక్కడ ఉన్న అధికారులకు, భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు.

స్ట్రాంగ్‌రూంల వద్ద మూడంచెల భద్రతతో నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అన్ని చోట్లా సీసీ కెమెరాలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం లాగ్‌బుక్‌లో సంతకం చేశారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూమ్‌లు ఉన్న ప్రాంతంలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని ఆదేశించారు. అనంతరం విశాఖ నుంచి శ్రీకాకుళం వెళ్లారు. ఆదివారం ఆయన విజయనగరం జిల్లాల్లో పర్యటించనున్నారు.

తల్లి, ఇద్దరు పిల్లలను చంపేసిన కిరాతకుడు

ఖమ్మం మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఖమ్మం జిల్లాలోని తల్లాడ మండలంలో ఓ వ్యక్తి తన తల్లి, ఇద్దరు పిల్లలను చంపేసి పరారయ్యాడు. వెంకటేశ్వర్లు అనే వ్యక్తి తన తల్లి పోచ్చమ్మ(60), పిల్లలు నీరజ్(10), ఖుషీ(6)ను గోపాల్ పేట్ గ్రామంలో శుక్రవారం రాత్రి చంపేశాడు. ఆ తర్వాత పరారయ్యాడు.గ్రామస్థులు ఆ మహిళ, ఇద్దరు పిల్లలు కనిపించకపోవడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా వారు ఇంట్లో చచ్చిపడున్నారు. వెంకటేశ్వర్లు వారికి కనిపించలేదు.సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. సాగర్ ఆ ఇంటికి వచ్చి దర్యాప్తు చేపట్టారు. శవాలను స్థానిక ఆసుపత్రికి పోస్ట్ మార్టం నిమిత్తం పంపారు. ఇదిలావుండగా రెండు నెలల క్రితం వెంకటేశ్వర్లు తన భార్యను చంపాడు. అప్పుడు పోలీసులు అతడిని అరెస్టు చేశారు. కాగా ఇప్పుడు మళ్లీ తల్లి, పిల్లలను వెంకటేశ్వర్లు ఎందుకు చంపాడన్న విషయంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే ఇంటి సమస్యల కారణంగా వెంకటేశ్వర్లు మతి చలించినట్లు ప్రవర్తిస్తున్నాడని గ్రామస్థులు పోలీసులకు తెలిపారు.

కేరళకు భారీ వర్ష సూచన.. ఆ మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండీ

హైదరాబాద్, మే 18 :రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ అలర్ట్ ప్రకటించింది. రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది.

మే 19 నుంచి 21వ తేదీ వరకూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గాలివానతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇక 19, 20 తేదీల్లో పతనంతిట్ట, కొట్టాయం, ఇడుక్కి జిల్లాల్లో అతి భారీ వర్షం కురుస్తుందని అంచనా వేసింది. ఈ మేరకు ఆ మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. అదేవిధంగా ఆ రెండు రోజులు తిరువనంతపురం, కొల్లాం, అలప్పుజా, ఎర్నాకులానికి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక మే 21వ తేదీన రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌జారీ చేసింది. ఆ తొమ్మిది జిల్లాల్లోనూ రెడ్ అలర్ట్ మాదిరిగానే వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. ఇక నేడు పతనంతిట్ట, ఇడుక్కి, మలప్పురం జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది.

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో సాంకేతిక లోపం.. తమిళనాడులో ఎమర్జెన్సీ ల్యాండింగ్

చెన్నై, మే 18 : ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ఆ విమానాన్ని తమిళనాడులోని ఎయిర్‌పోర్ట్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఆ విమానంలోని 137 మంది ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారని, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు ఆ సంస్థ పేర్కొంది. శనివారం ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం కేరళ రాజధాని తిరువనంతపురం నుంచి కర్ణాటక రాజధాని బెంగళూరుకు బయలుదేరింది. అయితే సాంకేతిక లోపం వల్ల ఆ విమానాన్ని తమిళనాడులోని తిరుచిరాపల్లికి మళ్లించారు. అక్కడి ఎయిర్‌పోర్ట్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసినట్లు ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. అందులో ఉన్న 137 మంది ప్రయాణికులను మరో విమానంలో బెంగళూరు చేర్చే ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి విచారం వ్యక్తం చేశారు.

కాగా, శుక్రవారం కూడా ఇలాంటి సంఘటన జరిగింది. ఢిల్లీ నుంచి బెంగళూరు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానంలోని పవర్ యూనిట్‌లో అగ్ని ప్రమాదం హెచ్చరిక వెలువడింది. దీంతో ఆ విమానాన్ని తిరిగి ఢిల్లీకి మళ్లించారు. 175 మంది ప్రయాణికులున్న ఆ విమానాన్ని ఎయిర్‌పోర్ట్‌లో సురక్షితంగా ల్యాండ్ చేశారు.

రాజీవ్ గాంధీ బతికి ఉంటే ఎప్పుడో అయోధ్యలో రామమందిరం పూర్తి అయ్యేది

-కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి

హైదరాబాద్ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కాంగ్రెస్ పార్టీ మతసామరస్యానికి కట్టుబడి ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి తెలిపారు. శనివారం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ బతికి ఉంటే ఎప్పుడో అయోధ్యలో రామమందిరం పూర్తి అయ్యేదని, కోర్టు తీర్పు ప్రకారమే రామమందిరం నిర్మించామన్నారు. లోక్ సభ ఎన్నికలలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పడిన ఇండియా కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మోడీ మత విద్వేషాలు రెచ్చగొడు తున్నారని దుయ్యబట్టారు. బిజెపి తీరుతోనే రామమందిర నిర్మాణం ఆలస్యమైందన్నారు. బుల్డోజర్ కల్చర్ తెచ్చింది బిజెపి ప్రభుత్వం అని విరు చుకపడారు. జగిత్యాల ప్రజల తీర్పు ను గౌరవిస్తానని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

అమ్మ ఆదర్శ పాఠశాల, వరి ధాన్యం కొనుగోళ్లపై కీలక ఆదేశాలు జారీ

హైదరాబాద్, మే 18 :తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నేడు (శుక్రవారం) జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన పనుల పురోగతి, వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన అంశాలపై సీఎస్ శాంతి కుమారి సమీక్షించారు. దాంతో పాటు రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తున్నందుకు జిల్లా కలెక్టర్లను సీఎస్ శాంతి కుమారి అభినందించారు. వేసవి సెలవుల తరువాత పాఠశాలలు పునఃప్రారంభమయ్యే తేదీ జూన్ 12 లోగా వాటిని పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా తెరిచే రోజున ప్రతి విద్యార్థికి నోట్‌బుక్‌లు, పాఠ్యపుస్తకాలు, ఒక జత స్కూల్ యూనిఫాం అందేలా తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్లను ఆదేశించారు. చిన్నపాటి మరమ్మతు పనులు, విద్యుద్దీకరణ, మరుగుదొడ్లు, తాగునీరు, ఫర్నీచర్ పనులు నాణ్యతగా జరిగేలా పర్యవేక్షించాలని అధికారులను ఆమె ఆదేశించారు.

ధాన్యాన్ని త్వరగా సేకరించేలా చర్యలు..

రాష్ట్ర వ్యాప్తంగా రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లు, సేకరణ గురించి సీఎస్ శాంతికుమారి ప్రస్తావిస్తూ బ్యాలెన్స్ ధాన్యాన్ని త్వరగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి మిల్లులకు వేగంగా తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షంలో తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి కొంత మంది జిల్లాల కలెక్టర్లు తీసుకున్న చర్యలను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఇదే విధానాన్ని అనుకరించి తెలంగాణ వ్యాప్తంగా రైతులు నష్టపోకుండా ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సీఎస్ శాంతి కుమారి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వెంకటేశం, పంచాయత్ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రణరంగంగా తైవాన్ పార్లమెంట్.. పిడిగుద్దులు గుద్దుకున్న ఎంపీలు

హైదరాబాద్, మే 18 :తైవాన్ పార్లమెంట్ రణరంగాన్ని తలపించింది. శుక్రవారం ఉదయం సభలో ఎంపీలు తన్నుకున్నారు. స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి గందరగోళం సృష్టించారు. ఒకరిపై ఒకరు పిడిగుద్దులతో దాడి చేసుకున్నారు . ఉదయం సభ ప్రారంభమైనప్పటి నుంచి మధ్యాహ్నం వరకూ వాదోపవాదాలు, నినాదాలతో సభ దద్దరిల్లింది. మధ్యాహ్నం ప్రభుత్వ చర్యలను పర్యవేక్షించే చట్ట సభ్యులకు మరిన్ని అధికారాలు ఇచ్చేందుకు సంబంధించిన ప్రతిపాదనపై చర్చ సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఎంపీలు స్పీకర్ చుట్టూ చేరి గందరగోళం సృష్టించారు. టేబుళ్లపైకి ఎక్కి దూకండం, సహచర సభ్యులను బెంచీలపై నుంచి కిందకు తోసేయడం వంటి ఘటనలతో సభ యుద్ధ వాతావరణాన్ని తలపించింది. ఓ ఎంపీ ఫైళ్లు లాక్కొని పార్లమెంట్ నుంచి బయటకు పరుగులు తీశాడు. సభలో గందరగోళానికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. శాసనసభ మెజారిటీ లేకున్నా అధ్యక్షుడిగా ఎన్నికైన చింగ్ తే బాధ్యతలు చేపట్టడానికి కొన్ని రోజుల ముందు ఈ ఘటన జరగడం గమనార్హం.

ఖమ్మంలో దారుణం.. ఆస్తి కోసం తల్లి, ఇద్దరు కుమార్తెల హత్య

ఖమ్మం, మే 18 : ఖమ్మం జిల్లాలోని తల్లాడ మండలం గోపాలపేటలో దారుణం చోటు చేసుకున్నది. గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లు ఆస్తి కోసం తన తల్లితో పాటు ఇద్దరు కుమార్తెలను హత్య చేశాడు. తన పేరుపై ఆస్తి రాసివ్వడం లేదని కోపం పెంచుకున్న వెంకటేశ్వర్లు.. తల్లి పిచ్చమ్మ(60)ను గొంతు నులిమి చంపాడు. అనంతరం ఇద్దరు కుమార్తెలు నీరజ(10), ఝాన్సీ(6)లను చంపి పరారయ్యాడు.

పొలం తన పేరుపై రాయాలంటూ తల్లిని వెంకటేశ్వర్లు కొన్నేండ్లుగా వేధిస్తున్నట్లు తెలుస్తున్నది. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా, వెంకటేశ్వర్లు ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని, రెండేండ్ల క్రితం భార్యను కూడా హత్య చేశాడని స్థానికులు తెలిపారు.

సీరియల్ నటుడు చందు ఆత్మహత్య.. పవిత్ర జయరాం కూతురి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, మే 18 :త్రినయని సీరియల్ నటుడు చందు అలియాస్ చంద్రకాంత్ బలవన్మరణంతో కొత్త కొత్త విషయాలు తెరపైకి వస్తున్నాయి. చందు, పవిత్ర జయరాం పెళ్లి చేసుకున్నారని ఇన్నాళ్లూ అంతా అనుకున్నారు.. కానీ వారిది వివాహేతర సంబంధమని తెలిసింది. ఆరేండ్లుగా చందుతో పవిత్ర జయరాం రిలేషన్‌లో ఉన్నాడని చందు భార్య శిల్పా కూడా బయటపెట్టింది. అయితే వీళ్ల వివాహేతర సంబంధం వైరల్‌గా మారడంతో పవిత్ర జయరాం కూతురు ప్రతీక్ష కూడా స్పందించింది.

చందు, పవిత్ర జయరాం బంధం గురించి తప్పుగా మాట్లాడవద్దని ప్రతీక్ష రిక్వెస్ట్ చేసింది. వాళ్లిద్దరూ మంచి స్నేహితులు అని స్పష్టం చేసింది. చందు తనతో తరచూ ఫోన్‌లో మాట్లాడేవారని.. చదువుకోవాలని ఎంతగానో ప్రోత్సహించే వారని తెలిపింది. వాళ్ల అమ్మ అంత్యక్రియలకు కూడా చందు వచ్చారని చెప్పింది.కాగా, పవిత్ర జయరాంతో చందు ఆరేండ్లుగా రిలేషన్‌లో ఉన్నాడని అతని భార్య శిల్పా చెబుతోంది. త్రినయిని సీరియల్ ప్రాజెక్టు వచ్చినప్పటి నుంచే చందు, పవిత్ర మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతుందని తెలిపింది. నిజానికి చందు తన వెంటపడి, ప్రేమించి మరీ పెళ్లి చేసుకున్నాడని శిల్పా తెలిపింది. తమకు ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారని చెప్పింది. కానీ పవిత్ర మాయలో పడిన చందు గత ఐదేండ్లుగా తమను పట్టించుకోవడం మానేశాడని ఆవేదన వ్యక్తం చేసింది. పవిత్రతో రిలేషన్ కారణంగా తనను, పిల్లల్ని వదిలేశాడని.. ఐదేండ్లుగా ఇంటికి రావడం లేదని తెలిపింది. అప్పట్నుంచి తమతో మాట్లాడటం కూడా లేదని చెప్పింది. పవిత్ర ఆకస్మిక మరణంతో డిప్రెషన్‌కు గురైన చందు మూడు రోజుల క్రితం కత్తితో చేయి కోసుకుని ఆత్మహత్యకు యత్నించాడని కూడా తెలిపింది. పవిత్ర నీ దగ్గరకు వస్తున్నా అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో మెసేజ్ కూడా పెట్టినట్లు చెప్పింది.చందు ఆత్మహత్యపై అతని తండ్రి వెంకటేశ్ కూడా స్పందించాడు. పవిత్రతో రిలేషన్‌లో ఉన్నప్పటి నుంచి తల్లిదండ్రులు, భార్యాపిల్లలను చందు వదిలేశాడని చెప్పాడు. ఐదేండ్లుగా తమ ఇంటికి కూడా రాలేదని తెలిపాడు. అయితే మూడు రోజుల క్రితం తమ ఇంటికి వచ్చిన చందు.. పవిత్ర దగ్గరకు వెళ్లిపోతున్నా అని చెప్పాడని అన్నాడు. నిన్న ఉదయం లక్డీకపూల్ వెళ్లొస్తానని చెప్పి తిరిగి రాలేదన్నాడు. ఫోన్ చేసినా స్పందించకపోవడంతో అనుమానం వచ్చి.. తెలిసిన వ్యక్తిని చందు ఫ్లాట్‌కు పంపించామని చెప్పాడు. అప్పుడే చందు ఆత్మహత్య చేసుకున్నాడని తెలిసిందన్నాడు.

పేట్ బషీరాబాద్‌లో మాజీ మంత్రి మల్లారెడ్డి వీరంగం

హైదరాబాద్ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82 లో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఇతరుల మధ్య భూ వివాదం నెలకొంది. కోర్టు వివాదంలో ఉన్న ఓ స్థలాన్ని మాజీ మంత్రి మల్లారెడ్డి, అల్లుడు రాజశేఖర్ రెడ్డికి సంబంధించిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారని ఆరోపణలు వచ్చాయి. స్థలంలో వేసిన భారీ కేడ్లను మాజీ మంత్రి మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి అనుచరులు తొలగిస్తుండడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఎంఎల్ఎ మల్లారెడ్డి, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆయన అనుచరులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

కడప అల్లర్లపై ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆగ్రహం . సిఐ, అయిదుగురు ఎస్ ఐలకు మెమో

అమరావతి, మే 18 :పోలింగ్ రోజున కడప గౌస్‌నగర్‌లో ఇరు వర్గాల మధ్య రాళ్ల దాడులు జరిగిన ఘటనపై ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో ఉన్న సీఐ, ఐదుగురు ఎస్ఐలకు ఛార్జ్ మెమో జారీ జారీ చేశారు. కడప వన్‌టౌన్ సీఐ భాస్కర్‌రెడ్డి, ఎస్ఐలు రంగ స్వామి, తిరుపాల్ నాయక్, మహమ్మద్ రఫీ, ఎర్రన్న, అలీఖాన్‌కు ఛార్జ్ మెమోలు పంపించారు. వీరందరి పైనా శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. పూర్తి స్థాయి విచారణ అనంతరం చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

కాగా, 13వ తేదీన కడప నగరంలోని గౌస్‌నగర్‌లో టిడిపి, వైసిపి కార్యకర్తల మధ్య జరిగిన రాళ్ల దాడి ఘటనను పోలీసుశాఖ తీవ్రంగా పరిగణించింది. టిడిపి కార్యకర్తలపై దాడులకు తెగబడేలా వైకాపా కార్యకర్తలను మంత్రి అంజద్‌బాషా కుటుంబ సభ్యులు రెచ్చగొడుతూ భయానక వాతావరణం సృష్టించారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఎవరినీ నిలువరించలేదనే విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటనపై ఎస్పీ

సిద్ధార్థ్ కౌశల్ శనివారం సమీక్ష నిర్వహించారు. ఆ రోజు విధుల్లో ఉన్న అధికారులందరికీ ఛార్జి మెమోలు దాఖలు చేశారు.జూన్ 4 న కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో జిల్లా ఎస్.పి కౌశల్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ అధికారులతో సూక్ష్మ స్థాయిలో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సందర్భంగా క్షేత్ర స్థాయిలో ఎక్కడెక్కడ, ఎవరు, ఎలా విధులు నిర్వహించాలో ఆదేశాలిచ్చారు. కౌంటింగ్ నేపథ్యంలో జూన్ నెల 1 నుండి 6 వరకూ ఎలాంటి ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే రాజకీయ నేతల గృహనిర్బంధాలు, జిల్లా బహిష్కరణ అమలు చేయడం జరుగుతుందని వివరించారు. ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే వారిపై కూడా నాన్ బెయిలబుల్ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో కడప డి.ఎస్.పి ఎం.డి షరీఫ్, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.రాజు, వన్ టౌన్ సి.ఐ సి.భాస్కర్ రెడ్డి, నగరం లోని సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

స్వాతి మలివాల్ కేసులో బిభవ్ కుమార్‌కు లభించని ఊరట.. బెయిల్ పిటిషన్ తిరస్కరణ

న్యూఢిల్లీ, మే 18 :: ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్‌పై దాడి కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్‌కు ఊరట లభించలేదు. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు తిరస్కరించింది. ఈ కేసులో బిభవ్ కుమార్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే దీనికి ముందుగానే ముందస్తు బెయిల్ కోసం ఢిల్లీ కోర్టును ఆయన ఆశ్రయించారు. మే 13న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను కలిసేందుకు స్వాతి మలివాల్‌కు ఎలాంటి అపాయింట్‌మెంట్ లేదని బిభవ్ కుమార్ తరపు సీనియర్ న్యాయవాది ఎన్ హరిహరన్ కోర్టుకు తెలిపారు. సీఎం కేజ్రీవాల్ భద్రతా ఉల్లంఘనకు ఆమె ప్రయత్నించారని ఆరోపించారు.

కాగా, స్వాతి మలివాల్‌పై దాడి ఆరోపణలు కల్పితమని బిభవ్ కుమార్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనికి సంబంధించి సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలను ఆయన సమర్పించారు. ఎవరి ఒత్తిడి వల్లనో ఈ నెల 16న పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసిందని ఆరోపించారు. బిభవ్ కుమార్‌కు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండానే పోలీసులు ఆయనను అరెస్ట్ చేసినట్లు కోర్టులో వాదించారు.

మరోవైపు బిభవ్ కుమార్ ముందస్తు బెయిల్‌పై విచారణ జరుగుతుండగా శనివారం సాయంత్రం 4.15 గంటలకు ఆయనను పోలీసులు అరెస్టు చేసినట్లు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అతుల్ కుమార్ శ్రీవాస్తవ కోర్టుకు తెలిపారు. దీంతో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను నిరుపయోగంగా పరిగణించాలని కోరారు. ఈ నేపథ్యంలో బిభవ్ కుమార్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు కొట్టివేసింది.

మీ ఆఫీస్‌కు వస్తాం...బీజేపీకి అర్వింద్ కేజ్రీవాల్ సవాల్

న్యూఢిల్లీ, మే 18 :ప్రధాని నరేంద్రమోదీపై, అధికార బీజేపీపై ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రతిపక్ష నేతలను తొక్కేయడమే బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని ఆయన ఆరోపించారు. బీజేపీ బెదిరింపులకు ఆమ్ ఆద్మీ పార్టీ లొంగకపోవడంతో కక్షసాధింపులకు పాల్పడుతోందని మండిపడ్డారు. అయినా ఆప్ భయపడదని హెచ్చరించారు. ఈ మేరకు స్వాతి మాలివాల్‌పై దాడి కేసులో తన పీఏ బిబవ్ కుమార్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేసిన అనంతరం కేజ్రీవాల్ తన ఎక్స్ ఖాతాలో ఒక వీడియోను పోస్టు చేశారు.

రేపు మధ్యాహ్నం 12 గంటలకు తమ పార్టీ ముఖ్య నేతలందరినీ తీసుకుని ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయానికి వస్తున్నానని, అక్కడ మీకు కావాల్సిన వాళ్లను అరెస్ట్ చేసి జైల్లో పెట్టవచ్చని కేజ్రీవాల్ సవాల్ చేశారు. బీజేపీ ఇప్పటికే మనీశ్ సిసోడియాను, సంజయ్ సింగ్‌ను జైల్లో పెట్టిందని, ఇప్పుడు నా పీఏను కూడా అరెస్ట్ చేసిందని ఆయన అన్నారు. రాఘవ్ చద్దా లండన్ నుంచి వస్తున్నాడని వాళ్లే చెబుతున్నారని, ఆయనను కూడా వీళ్లు జైల్లో పెడుతారని ఎద్దేవా చేశారు.

ఆప్ నేతలు సౌరభ్ భరద్వాజ్‌ను, అతిషిని కూడా జైల్లో పెడుతామని వాళ్లే చెబుతున్నారని కేజ్రీవాల్ వెల్లడించారు. కేంద్రం ఇలా మా వెంట పడుతుండటం ఆశ్చర్యంగా ఉందన్నారు. మేం ఏం తప్పు చేశామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'బీజేపీ చేయలేని విధంగా ఢిల్లీలో నాణ్యమైన విద్యను అందించడమే మేం చేసిన తప్పు. నగర పౌరుల కోసం మొహల్లా క్లినిక్‌లు ఏర్పాటు చేసి మంచి వైద్యం, మందులు అందించడమే మేం చేసిన తప్పు. బీజేపీ అలా చేయలేదు. అందుకే మొహల్లా క్లినిక్‌లను బంద్ చేయాలని చూస్తోంది' అని కేజ్రీవాల్ విమర్శించారు.

మణిపూర్ వెలుపల యూపీఎస్సీ పరీక్షలు రాసే వారికి మూడు వేలు ఇవ్వండి: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, మే 18 :సుప్రీంకోర్టు అరుదైన ఆదేశాలు జారీ చేసింది. మణిపూర్ వెలుపల యుపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్‌కు హాజరయ్యే వారికి రోజుకు మూడు వేలు ఇవ్వాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మే 26న యుపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ జరుగనున్నది. అయితే అల్లర్లు, హింసాత్మక సంఘటనలతో మణిపూర్ అట్టుడిగిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మణిపూర్ వెలుపల పరీక్షా కేంద్రాలను మార్చాలని, రవాణా సౌకర్యం కల్పించాలని కోరుతూ 140 మంది అభ్యర్థులు తొలుత ఢిల్లీ హైకోర్టును ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

కాగా, మణిపూర్‌లోని కొండ జిల్లాల అభ్యర్థులు ఎంచుకున్న ఇంఫాల్ పరీక్షా కేంద్రాన్ని మార్చడానికి అనుమతిస్తామని మార్చి 29న ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. అలాగే వారికి ప్రయాణ ఏర్పాట్లు చేయడంతోపాటు ఖర్చుల నిమిత్తం రోజుకు రూ.1500 చొప్పున భత్యం ఇవ్వాలని మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

మరోవైపు మణిపూర్ వెలుపల పరీక్షా కేంద్రాలు ఎంచుకున్న, మార్చుకున్న అభ్యర్థుల పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. అభ్యర్థులకు రవాణా ఏర్పాట్లు చేయాలన్న హైకోర్టు ఆదేశం ఆచరణాత్మకం కాదని అభిప్రాయపడింది.

ఈ నేపథ్యంలో హైకోర్టు సూచించిన రోజువారీ భత్యాన్ని రూ. 1,500 నుంచి రూ.3,000కు సుప్రీంకోర్టు పెంచింది. ఈ ప్రయోజనం పొందాలనుకునే మణిపూర్ అభ్యర్థులు ఈమెయిల్ ద్వారా వారి చిరునామా పరిధిలోని నోడల్ అధికారిని సంప్రదించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ చేసింది.

బ్యాంకింగ్ దిగ్గజం నారాయణ్ వాఘుల్ కన్నుమూత

న్యూఢిల్లీ, మే 18 :భారత్ ఆధునిక బ్యాంకింగ్ రూపశిల్పి, ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ చైర్మన్ నారాయణ్ వాఘుల్ (88) శనివారం మధ్యాహ్నం చెన్నైలోని అపోలో దవాఖానలో మరణించారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణ్ వాఘుల్.. వెంటిలేటర్ మద్దతుపై చికిత్స పొందారని ఆయన కుటుంబం శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఆయనకు భార్య, కూతురు, కొడుకు ఉన్నారు.

బ్యాంకింగ్ ఇండస్ట్రీలో పలు సంస్థలకు నాయకత్వ స్థానాల్లో నారాయణ్ వాఘుల్ పని చేశారు. 1985లో భారత్‌లో ప్రారంభమైన ఐసీఐసీఐ బ్యాంకుకు 11 ఏండ్ల పాటు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేశారు. ఒక పబ్లిక్ ఫైనాన్స్ సంస్థగా ఐసీఐసీఐని ప్రైవేట్ బ్యాంకుగా తీర్చిదిద్దడంలో ఆయన కీలక బాధ్యతలు నిర్వర్తించారు. బ్యాంకింగ్ రంగానికి ఆయన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2006లో పద్మభూషణ్ పురస్కారంతో నారాయణ్ వాఘుల్‌ను గౌరవించింది.

1960వ దశకంలో భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ)లో ఆఫీసర్‌గా పని చేశారు. తదుపరి కొన్నాళ్లకు జాతీయ బ్యాంకింగ్ యాజమాన్య సంస్థలో అధ్యాపకుడిగా పని చేసేందుకు ఎస్బీఐలో ఉద్యోగాన్ని వదులుకున్నారు. తర్వాత రెండేండ్లలోపే పుణె కేంద్రంగా పని చేసిన సంస్థ డైరెక్టర్‌గా నియమితులైనా తిరిగి కేంద్ర ప్రభుత్వ బ్యాంక్ 'సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, 1981లో బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. తదుపరి 1985లో ఐసీఐసీఐ సీఎండీగా నియమితులైన వాఘుల్.. యువ బ్యాంకర్ల టీంతో.. ఆ సంస్థను ప్రైవేట్ బ్యాంకుగా తీర్చిదిద్దారు. మద్రాస్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న వాఘుల్.. 1996 వరకూ ఐసీఐసీఐ బ్యాంకులో పని చేశారు. తదుపరి పలు కార్పొరేట్ సంస్థల బోర్డు సభ్యుడిగా కొనసాగారు.

చట్టాలపై ప్రజలకు అవగాహన సదస్సులు

మహబూబాబాద్, మే 18 :(నేటినిజం ప్రతినిధి): :పెద్దవంగర మండల కేంద్రం మరియు వడ్డెకొత్తపల్లి గ్రామంలో చట్టాలపై ప్రజలకు న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తొర్రూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సరిత పాల్గొని న్యాయవ్యవస్థ మరియు చట్టాల పైన ప్రతి ఒక్క పౌరుడు అవగాహన కలిగి ఉండాలని, యువత చెడు అలవాట్లకు బానిసై తప్పుదారి పట్టకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని వారి ప్రవర్తనలో మార్పు కనిపించినట్లయితే వెంటనే జాగ్రత్త పడాలని అన్నారు. భూ సమస్యలు వాటి పరిష్కార మార్గాలు తెలియ జేయటం జరిగింది

.ఈ కార్యక్రమంలో తొర్రూరు బార్ కౌన్సిల్ అధ్యక్షులు ప్రవీణ్ రాజ్ , న్యాయవాదులు,స్థానిక ఎస్సై మహేష్ , పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, శివరాత్రి మురళి ,వడ్డెకొత్తపల్లి మాజీ సర్పంచ్,ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ములప్రవీణ్ రావు ,కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, రైతు సమన్వయ కమిటీ మల్లికార్జున చారి , మాజీ వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, యువజన సంఘాల నాయకులు ఎర్రగొల్ల రమేష్,చట్టు యాకన్న,పాక అనిల్, గుమ్మడ వెల్లి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ అధికారుల తీరుపై ఎమ్మెల్యే కోవాలక్ష్మి ఫైర్

హైదరాబాద్, మే 18 :అటవీ శాఖ అధికారులపై ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవాలక్ష్మి సీరియస్ అయ్యారు. అక్రమ ఇసుక, కలప తరలింపునకు కొందరు అటవీ అధికారులు సహకరిస్తున్నారని మండిపడ్డారు. రైతులపై దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఫారెస్టు అధికారులే అసలు దొంగలు అని విమర్శించారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో శనివారం జడ్పీ సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సమావేశానికి డీఎఫ్‌వో నీరజ్‌కుమార్ గైర్హాజరయ్యారు. ఆయనకు బదులుగా కాగజ్‌నగర్ ఇన్‌ఛార్జి ఎఫ్‌డీవో అప్పలకొండ హాజరయ్యారు. ఈ సందర్భంగా తన పరిధిలోని గ్రామాలకు రోడ్డు, బ్రిడ్జిలకు అనుమతులు ఇవ్వకుండా అటవీ అధికారులు జాప్యం చేయడంపై కోవాలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం ఉందని తెలిసినప్పటికీ డీఎఫ్‌వో ఎందుకు హాజరుకాలేదని.. తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. డీఎఫ్‌వోను సరెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పట్టించుకోకుండా బీట్ అధికారులు గ్రామాల్లో ఎలా తిరుగుతారో చూస్తామని అన్నారు. ఆదివాసీలు తిరగబడతారు జాగ్రత్త అని హెచ్చరించారు.

తెలంగాణ సారస్వత పరిషత్తు
తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్

ఆహ్వానం

మాతృమూర్తి శ్రీమతి కోడూరు శాంతమ్మ స్మారక
బాల సాహిత్య సమ్మేళనం
2024 మే 29, 30 తేదీల్లో

వేదిక : డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరం
తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణం
తిలక్‌రోడ్, అబిడ్స్, హైదరాబాద్

మొదటి సదస్సు
మధ్యాహ్నం 2 గంటలకు
'బడిలో తెలుగు భాష' చర్చా గోష్ఠి
విశిష్ట అతిథి
డా. దాసరి వెంకట రమణ
కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత
అధ్యక్షులు
డా. వి.ఆర్. శర్మ ప్రముఖ బాలసాహితీవేత్త
పాల్గొనే ప్రముఖులు
శ్రీ బద్రి కూర్మారావు, శ్రీ కూకట్ల తిరుపతి, శ్రీ సయ్యద్ షఫీ
డా. చిట్యాల దేవేంద్రప్ప, శ్రీ గోపగాని రవీందర్, శ్రీ చక్రవర్తుల శ్రీనివాస్
శ్రీ పుల్లా రామాంజనేయులు, శ్రీమతి త్రిపురారి పద్మ, శ్రీ అక్షరం ప్రభాకర్
డా. శారదా హన్మాండ్లు, శ్రీమతి జి. శ్రీమతి, శ్రీ అరుణ బట్టువార్
డా. తూర్పింటి నరేష్ కుమార్, శ్రీ శీలం భద్రయ్య, శ్రీ కొండూరు పోతన
శ్రీమతి బాలబోయిన రమాదేవి, శ్రీ గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ
సమన్వయ కర్త : డా. ఉప్పల పద్మ అధ్యాపకులు,రాష్ట్ర విద్యా పరిశోధనా మండలి

సాయంత్రం 4 గంటలకు
రెండవ సదస్సు
"పత్రికలు – బాలసాహిత్యం' చర్చా గోష్ఠి
అధ్యక్షులు : శ్రీ బైస దేవదాసు 'నేటి నిజం' సంపాదకులు
విశిష్ట అతిథి : శ్రీ మణికొండ వేదకుమార్ 'బాల తెలిమి' సంపాదకులు
పాల్గొనే బాలల పత్రిక సంపాదకులు, పత్రికా రచయితలు
శ్రీ టి. వేదాంత సూరి (మొలక), శ్రీ పొత్తూరి సుబ్బారావు (సాహితీ కిరణం)
శ్రీ యన్.కె. బాబు (నాని), డా. నెమిలేటి కిట్టన్న (బాలల నేస్తం)
శ్రీ రాజా (చెకుముకి), శ్రీమతి రత్నమాధవి (గడుగ్గాయి)
శ్రీ ప్రభాకర్ (చందమామ), శ్రీ కంతేటి చంద్రప్రతాప్
డా. బి. మనోహరి (మూసి)
సమన్వయకర్త : శ్రీ కోమటి రెడ్డి బుచ్చిరెడ్డి ప్రముఖ బాలసాహితీవేత్త

సాయంత్రం 6 గంటలకు
మూడవ సదస్సు
'కథ చెప్పే కళ'
అధ్యక్షులు
శ్రీ చొక్కాపు వెంకటరమణ
కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత
విశిష్ట అతిథి
శ్రీమతి కన్నెగంటి అనసూయ
కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత
పాల్గొనే కథకులు
డా. ఎం. హరికిషన్, శ్రీమతి మనోజ, శ్రీమతి సమ్మెట ఉమాదేవి
శ్రీ ఎన్నువెళ్ళి రాజమౌళి, శ్రీమతి దివ్య, శ్రీ టి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం
శ్రీ వంగపల్లి పద్మ, శ్రీమతి ఎ. ప్రమీల, శ్రీమతి కృష్ణ చైతన్య
సమన్వయ కర్త : శ్రీమతి రమాదేవి కులకర్ణి ప్రముఖ కవయిత్రి

30వ తేది ఉదయం 10గంటకు
నాల్గవ సదస్సు
"లలిత కళా పరిచయం"
అధ్యక్షులు : శాంతా రావు బాల వికాసకారులు
విశిష్ట అతిథి : డా. జి. అమృతలత విద్యావేత్త, ప్రముఖ రచయిత్రి
ప్రసంగాంశాలు – వక్తలు
సంగీతం - శ్రీమతి మాడభూషిణి రాజ్యలక్ష్మి సంగీత విద్వాంసురాలు
నృత్యం - కోకా విజయలక్ష్మి ప్రముఖ నర్తకి, నాట్యగురువు
నాటకం - శ్రీ బీచరాజు శ్రీధర్ ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు
చిత్రలేఖన శిల్పకళ - శ్రీ జె. వెంకటేశ్వర్లు (జెవి) ప్రముఖ చిత్రకారులు, జెఎన్టీయూ అధ్యాపకులు
జానపద కళలు - శ్రీ గజవెల్లి ఈశ్వర్ తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాల అధ్యాపకులు
సమన్వయకర్త : శ్రీ కోకిల నాగరాజు అధ్యాపకులు, కళాకారులు

మధ్యాహ్నం 12 గంటలకు
ఐదవ సదస్సు
"బాల సాహిత్యం – ప్రమాణాలు"
అధ్యక్షులు : శ్రీమతి ముంజులూరి కృష్ణకుమారి ప్రముఖ బాలసాహితీవేత్త
విశిష్ట అతిథి: శ్రీమతి మాడభూషి లలితా దేవి కన్వీనర్, మాడభూషి రంగాచార్య స్మారకట్రస్టు
పాల్గొనే బాలసాహితీవేత్తలు
శ్రీ టి.వి. రామకృష్ణ, శ్రీ పుప్పాల కృష్ణమూర్తి
డా. గంగిశెట్టి శివకుమార్, డా. బి.వి.ఎన్. స్వామి
డా. కందేపి రాణి ప్రసాద్, శ్రీ పైడిమర్రి రామకృష్ణ
డా. సిరి, శ్రీ మాచిరాజు కామేశ్వరరావు
డా. సాగర్ల సత్తయ్య, శ్రీ ఆర్.సి. కృష్ణస్వామి
శ్రీ ఉండ్రాళ్ళ రాజేశం, శ్రీ కొత్తపల్లి సురేశ్
సమన్వయకర్త : డా. అమరవాది నీరజ బాల సాహితీవేత్త

భోజన విరామం
ఆరో సదస్సు
మధ్యాహ్నం 2.30 గంటలకు
"బాల సాహిత్యం – గ్రంథాలయాలు"
అధ్యక్షులు : శ్రీ సి.ఎ. ప్రసాద్ బాల సాహితీవేత్త
విశిష్ట అతిథి : శ్రీ శీల అవిలేను స్వచ్ఛంద గ్రంథాలయ నిర్వాహకులు
పాల్గొనే బాల సాహితీవేత్తలు, గ్రంథాలయ నిర్వాహకులు
డా. వాసరవేణి పర్శరాములు, శ్రీ కిలపర్తి దాలినాయుడు
శ్రీ డి. ప్రవీణ్ శర్మ, శ్రీ కూచిమంచి నాగేంద్ర
శ్రీ కందుకూరి భాస్కర్, శ్రీ పోరెడ్డి అశోక్
శ్రీ రాచర్ల రమేష్, శ్రీ మెండు మహేశ్వర్
శ్రీ ఎస్. వెంకటనారాయణ, శ్రీమతి గద్వాల కిరణ్ కుమారి
శ్రీమతి సబ్బని సుమిత్రాదేవి, శ్రీ దుర్గం బైతి
సమన్వయం : డా. కాసర్ల నరేష్ రావు బాల సాహితీవేత్త, రచయిత

సాయంత్రం 4.30 గంటలకు
సమాపనోత్సవం
అధ్యక్షులు
ఆచార్య ఎల్లూరి శివారెడ్డి
అధ్యక్షులు, తెలంగాణ సారస్వత పరిషత్తు
ముఖ్య అతిథి
శ్రీమతి ఎం. రాధారెడ్డి
డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన మండలి (ఎస్.సి.ఈ.ఆర్.టి.)
విశిష్ట అతిథి
శ్రీమతి పాలడుగు సరోజినీ దేవి
సంయుక్త సంచాలకులు, మోడల్ స్కూల్స్, తెలంగాణ ప్రభుత్వం
గౌరవ అతిథి
డా. పత్తిపాక మోహన్
దక్షణప్రాంత అధికారి, నేషనల్ బ

విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి..

–శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ సంకశాల మల్లేశ్

రాజన్న సిరిసిల్ల, మే 18 :(నేటినిజం ప్రతినిధి): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ దిశగా కృషిచేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి సంకశాల మల్లేశ్ పేర్కొన్నారు. శనివారం రోజున అగ్రహారం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్లలో కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆర్థిక సహాయ సహకారాలతో, కళాశాల అకాడమిక్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన అకాడమిక్ ఫెస్టివల్, బంగారు పతకాల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నిరంతరం సాధన చేస్తే తప్పక లక్ష్యాలని సాధించవచ్చన్నారు. ప్రతి విద్యార్థి రోజుకు కనీసం ఐదు నుండి ఆరు గంటలు సాధన చేస్తే లక్ష్యాన్ని చేరుకోగలరన్నారు. నేటి యువత టీవీ, సెల్ ఫోన్, సినిమా వంటి మాధ్యమాలకి బానిసలు కావడం బాధాకరమని, వాటిని విద్యార్థులు కేవలం తమ విద్య, విజ్ఞానం మరియు వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడానికి మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. రానున్న పీ.జీ. ప్రవేశ పరీక్షలు మరియు ఉద్యోగ పోటీ పరీక్షలలో విజయం సాధించేలా ప్రణాళికలను సిద్ధం చేసుకుని దాని కనుగుణంగా సన్నద్ధం కావాలని సూచించారు. తదనంతరం 2020–2023 విద్యా సంవత్సరంలో అకాడమిక్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కళాశాల విద్యార్థులు పున్న శాస్త్రి, సనా, అరుణ్ కుమార్, మేహ, నందిని, రేవతి, రిషింద్ర, కేజీయా, రజిత, సౌజన్య, సౌమ్య, భార్గవి, ఎన్ఎస్ఎస్ విభాగంలో రాజు, రఘు ప్రసాద్ లకు, స్పోర్ట్స్ విభాగంలో అజయ్, అనిల్ లకు బంగారు పతకాలను అందజేశారు. టీజీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారి సురేందర్ రెడ్డి

మాట్లాడుతూ విద్యార్థులు అకాడమిక్, పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించడానికి నిరంతరం సాధన తప్పనిసరి అని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ కళాశాల ప్రగతిని వివరించారు. కళాశాల ప్రగతికి ఎల్లవేళలా చేయూతనందిస్తూ, కళాశాలలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు బంగారు పతకాలను అందించడానికి తమ వంతు ఆర్థిక చేయూతను అందించిన కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం బాధ్యులను అభినందించారు.

కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ ఈ సభకి ప్రారంభ ఉపన్యాసం చేశారు. కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ మధురాజేశ్ ఈ కార్యక్రమ నివేదికను సమర్పించారు. తదనంతరం ఏర్పాటుచేసిన విద్యార్థుల సంగీత, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శ్రీనివాస్, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు వి.రాధా కృష్ణమాచార్యులు, కార్యదర్శి. జి. సత్యనారాయణ రెడ్డి, పరుశరాములు, జయవర్ధన్, జగన్నాథ చార్యులు, ఈ కార్యక్రమ కన్వీనర్ మధు రాజేష్, సహ కన్వీనర్ డాక్టర్ ఎం మల్లారెడ్డి, కళాశాల ఐక్యువిసి కోఆర్డినేటర్ డాక్టర్ వి. వెంకటేశ్వర్లు, కళాశాల ఏవో అంజాద్ అలీ, కళాశాల అధ్యాపకులు డాక్టర్ అప్సారీ ఉస్మాని, రాజేశ్, డాక్టర్ ప్రభాకర్, నర్సయ్య, దీపిక, డాక్టర్ అర్జున్, రమేశ్ బాబు, ఫకీర్ బాబా, అధ్యాపకేతర సిబ్బందిర గోపీకృష్ణ, శాంతిరాజ్, రాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తాకుతుంది...

–కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిచాయి..

–బోనస్ 500, రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా రూ.15,000 ల పై కాంగ్రెస్ ది పూటకో మాట...

–బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



కరీంనగర్, మే 18 : (నేటినిజం ప్రతినిధి) సర్కార్ నిర్లక్ష్యంవల్లే కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసిపోయాయని, ఆరుగాలం కష్టించి పండించిన పంట కళ్ళముందే నష్టపోయి, రైతు విలవిల్లాడుతుంటే ప్రభుత్వం చోద్యం చేస్తుందని, కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తాకుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మానకొండూరు మండలంలో కొనుగోలు కేంద్రాలను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు కల్పించకపోవడం, అకాల వల్ల రైతాంగం పరిస్థితి దయనీయంగా మారిందన్నారు., వేలాది టన్నుల ధాన్యం తడిసి పోయిందని, తడిసిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు వడ్ల కొనుగోలు విషయంలో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని ఏకరవు పెట్టిన, కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న పట్టించుకున్న నాథుడే లేడన్నారు.. తాలు, తరుగు ,తేమ పేరిట రైతులను వేధించి, పంట కొనుగోలు చేయకుండా రైతాంగాన్ని ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. క్వింటాలుకు 4 నుండి 5,10 కిలోల చొప్పున తరుగుతీయడంఅన్యాయమన్నారువర్షం పడితే వడ్లపై కప్పడానికి టార్పాలిన్లు కూడా ఇవ్వకుండా, కనీసం గన్ని బ్యాగులు అందించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. రైతులకు బీఆర్ఎస్ పాలనలో ఏ విధమైన అన్యాయం జరిగిందో అంతకంటే ఎక్కువ మోసం కాంగ్రెస్ పాలనలో జరుగుతోందన్నారు. గతంలో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు ఇస్తామని కేసీఆర్, కేటీఆర్ ఇచ్చిన హామీలన్నీ గాలికి ఎగిరిపోయాన్నారు. . కాంగ్రెస్ పాలనలోనూ అదే పరిస్థితి ఉందని వంట నష్టపోయిన రైతులకు నయాపైసా సాయం అందలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని నమ్మించి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ, ఇప్పటి వరకు వాటిని సక్రమంగా అమలు చేసింది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానివి ఉద్దెర ముచ్చట్లు, మాటలేరన్నారు. హామీలపై కాంగ్రెస్ ముట్టుకో మాట మాట్లాడుతుందని , ప్రధానంగా పంట బోనస్ రూ.500, రైతు భరోసా రూ .15000, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పై, రైతు కూలీలకు రూ.12 వేల బోనస్ ల పై కాంగ్రెస్ దాటవేత ధోరణి ప్రదర్శిస్తుందన్నారు.. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయాలని,. అట్లాగే తడిసిన వడ్లను పూర్తిగా కనీస మద్దతు చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గంగిపల్లి ఎంపిటిసి రంగు భాస్కరాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పనీ తిరుపతి, మండల ప్రధానకార్యదర్శులు కత్తి ప్రభాకర్ గౌడ్, సొన్నాకుల శ్రీనివాస్, చెంజర్ల మాజీ సర్పంచ్ జిల్లెల రాజమౌళి, కెల్లెడు మాజీ ఎంపీటీసీ పెండ్యాల కొమరయ్య, మండల ఉపాధ్యక్షులు పుషకోయిల రమేష్, పోచంపల్లి శ్రీనివాస్, ఎదులాపురం అశ్విన్ తేజ, వెల్మరెడ్డి రాజేందర్ రెడ్డి,కోశాధికారి మీస రమణయ్య, నాయకులు ఆడప రవి, మార్కొండ రమేష్ పటేల్,బాషపోయిన ప్రదీప్ యాదవ్, ఆరెల్లి శ్రీహరి,మార్క సుమతి,గాడిచర్ల భూమయ్య ఆరెపల్లి సునంద్, తాడూరి కిరణ్ రెడ్డి, కొండ్ర వర(ప్రసాద్, కొండ్రసురేష్ కుమార్, కోల శ్రీనివాస్, అట్ల హనుమంతు, పిట్టల అజయ్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

–సీపీఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్

రాజన్న సిరిసిల్ల, మే 18 :(నేటినిజం ప్రతినిధి): జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ పిలుపునిచ్చారు.భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) జిల్లా స్థాయి రాజకీయ శిక్షణాతరగతులు జూన్ 8, 9, 10 తేదీలలో వేములవాడ పట్టణంలో జరుగుతాయని, ఇట్టి శిక్షణ తరగతులకు జిల్లా నలుమూలల నుండి ఎంపికచేయబడిన 100 మంది ముఖ్య నాయకులు ఈ తరగతులలోతర్ఫీదుపొందుతారని తెలిపారు. రాష్ట్ర పార్టీ నాయకులు శిక్షణా ఇస్తారు ఈ తరగతులను సిపిఎం పార్టీ నాయకులు, కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిపిఎం పార్టీ కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. మన జిల్లాలో వీర్నపల్లి గర్జనపల్లి మరిమడ్ల, చందుర్తి గ్రామాల్లో రైతులు సాగు చేసుకున్న పోడు భూములకు హక్కు పత్రాలు పోరాటాలు నిర్వహించిందన్నారు.

రామోజీపేట ఇల్లంతకుంట అల్మాస్పూర్ గ్రామాల్లోని దళితులపై అగ్రవర్ణాల చేసిన దాడులకు వ్యతిరేకంగా అందర్నీ ఐక్యం చేసి కేసులకు సైతం భయపడకుండా ఉద్యమాన్ని నిర్వహించిందన్నారు. సిరిసిల్ల, ఇల్లంతకుంటలో ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ కోసం పోరాటం చేసిన ఫలితంగా వందలాది మందికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ అందించిందని, పవర్ లూమ్ గ్రామపంచాయతీ మున్సిపల్, ఆశ అంగన్వాడి, హమాలి కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. జిల్లాలో పేదల సమస్యల పరిష్కారం కానీ సమస్యలు చాలా ఉన్నవని, రానున్న రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరిన్ని పోరాటాలు నిర్వహించేందుకు కార్యకర్తలకు తర్ఫీదునిస్తున్నామన్నారు. వేములవాడ పట్టణంలో మూడు రోజులపాటు సిపిఎం కార్యకర్తల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, కావునా సీపీఎం పార్టీ నాయకులు అందరూ పాల్గొని రాజకీయ శిక్షణ తరగతులను ఉపయోగించుకొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎరవెల్లి నాగరాజు, ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల, మల్లారపు ప్రశాంత్, గురిజాల శ్రీధర్నాయకులు గణేష్, అశోక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో నష్టపోయిన వారికి బీజేపీ అండగా ఉంటుంది

–బీజేపీ నేతలు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, సుగుర్తి జగదీశ్వరాచారి

కరీంనగర్, మే 18 : (నేటినిజం ప్రతినిధి) ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు.అకాల వర్షాలు,ఈదురు గాలులు, పిడుగుపాటుతో నష్టపోయిన పంటలను,ఆస్తులను సందర్శించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ బీజేపీ శ్రేణులకు పిలుపునివ్వగా, తిమ్మాపూర్ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో శనివారం జూగుండ్ల, వచ్చునూర్, నేదునూర్ తదితర గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి బాధిత రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులైనా కూడా కొనుగోళ్ల ప్రక్రియ మందకొడిగా నడుస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులకు, స్థానిక ఎమ్మెల్యే కు ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సంక్షేమంపై లేదని విమర్శించారు. వాతావరణ శాఖ సూచనలుస్తున్నప్పటికీ దాన్యం కొనుగోళ్లపై అధికారులు నిర్లక్ష్యం వహించడం మంచిది కాదని అన్నారు. తడిసిన దాన్యాన్ని కొనుగోలు చేయకపోతే బీజేపీ పక్షాన తీవ్రమైన నిరసనలు చేస్తామని పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఈదురుగాలులతో, పిడుగుపాటుతో చనిపోయిన పశువులకు, కూలిన ఇండ్లకు నష్టపరిహారం అందించి భాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు. జిల్లా ఈసీ మెంబర్ చింతం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, దళిత మోర్చా ఉపాధ్యక్షులు ఉప్పులేటి జీవన్,ఉప్పునూటి సాగర్, కానుగంటి మధుకర్ రెడ్డి, వర్ల దేవేందర్ రెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,కందుకూరి ఈశ్వరాచారి,జూగుండ్ల మాజీ సర్పంచ్ సాయిల్ల ఎల్లేష్, లెంకల రవీందర్ రెడ్డి,ఉప్పులేటి చిరంజీవి,సోషల్ మీడియా ఇంచార్జి అంకారపు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎస్బీలో గ్యారెంటీడ్ ఇంటర్న్‌షిప్, మెంటర్‌షిప్‌లతో ఎంబీఏ ప్రోగ్రామ్- 30 పైగా కార్పొరేషన్‌లు, స్టార్టప్‌లతో భాగస్వామ్యం

హైదరాబాద్, మే 18 :విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి అవకాశాలు అందించాలన్న లక్ష్యంతో హరి శంకర్ సింఘానియా స్కూల్ ఆఫ్ బిజినెస్ (హెచ్ఎస్బీ) ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్‌లో స్పెషలైజేషన్‌తో రెండేళ్ళ ఎంబీఏ ప్రోగ్రామ్‌ను అందిస్తుంది. ప్రతిష్టాత్మకమైన కార్పొరేట్‌లు, స్టార్టప్‌ల హామీతో కూడిన ఇంటర్న్‌షిప్‌లతో పాటు కార్పొరేట్ నాయకుల మార్గదర్శకత్వం కూడా ఉంటుంది. ఇది వృత్తిపరంగా, వ్యక్తిగతంగా వృద్ధిని ప్రోత్సహిస్తుంది. 30 పైగా కంపెనీలతో భాగస్వామ్యం కలదు. విద్యార్థులు అస్సెనట్యుర్, ఇన్ఫో ఎడ్జ్, మేక్ మై ట్రిప్ వంటి ప్రముఖ కంపెనీల నుంచి కనీసం లక్ష నెలవారీ స్టైఫండ్‌తో రెండు నెలల ఇంటర్న్‌షిప్ ఉంటుంది. ఈ ఇంటర్న్‌షిప్‌లు ఏవైనా ఇంటర్న్‌షిప్‌లు మాత్రమే కాదు. ఇవి కేవలం హెచ్ఎస్బీ విద్యార్థులకు మాత్రమే. అదనంగా.. విద్యార్థులు స్టార్టప్‌లతో నాలుగు నెలలు లైవ్ ప్రాజెక్ట్‌లలో నిమగ్నం అవుతారు. అమూల్యమైన, ఆచరణాత్మక అనుభవాన్ని పొందుతారు. ఇంటర్న్‌షిప్‌లు, మెంటర్‌షిప్‌ల ఈ ప్రత్యేక సమ్మేళనం ఉత్పత్తి నిర్వహణ, అంతకు మించి విజయవంతమైన కెరీర్‌లకు అవసరమైన నైపుణ్యాలను కలిగి ఉంటుంది. హెచ్ఎన్బీ ప్రోగ్రామ్ ద్వారా అందించే ఇంటర్న్‌షిప్‌లు, లైవ్ ప్రాజెక్ట్‌లు వివిధ పరిశ్రమలలో విభిన్నమైన ఉత్పత్తి ఫేసింగ్ పాత్రలను కవర్ చేస్తాయి. వీటిలో ఐటీ డబటీఈఎస్, టెక్నాలజీ ఉత్పత్తి, బ్యాంకింగ్ ఫిన్‌టెక్, ఈ–కామర్స్, హెల్త్‌టెక్, ఎడ్‌టెక్, గేమింగ్, రిటైల్, బీ2బీ, డీ2సీ ఉన్నాయి. ఈ అవకాశాలు విద్యార్థులు ప్రయోగాత్మక అనుభవాన్ని పొందేలా చేస్తుంది. వివిధ రకాల ప్రొఫెషనల్ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది. ఈ సందర్భంగా హెచ్ఎస్బీ డీన్ డాక్టర్ గ్రెగొరీ జే డన్ మాట్లాడుతూ హరి శంకర్ సింఘానియా స్కూల్ ఆఫ్ బిజినెస్ (హెచ్ఎన్బీ)లోనూ ఇండస్ట్రీ కేస్ స్టడీస్లోనూ లీడర్‌షిప్ వర్క్‌షాప్‌ల వంటి కార్యక్రమాల ద్వారా వ్యవస్థాపక సంస్కృతిని ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇవి విద్యార్థుల నాయకత్వ నైపుణ్యాలు, వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించుకోవడానికి శక్తిని ఇస్తాయన్నారు. ఈ విధానం వ్యాపార దృశ్యాన్ని నావిగేట్ చేయడానికి అవసరమైన విశ్వాసం, స్థితిస్థాపకతతో విద్యార్థులను సన్నద్ధం చేస్తుందన్నారు. హెచ్ఎన్బీలో మా ఎంబీఏ ప్రోగ్రామ్ విద్యార్థులకు ఆచరణాత్మక పరిశ్రమ అనుభవం, అమూల్యమైన మార్గదర్శకత్వ అవకాశాలను అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. కార్పొరేషన్‌లు, స్టార్టప్‌లతో మా భాగస్వామ్యాల ద్వారా విద్యార్థులు కెరీర్‌లో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానం, నెట్‌వర్క్‌లతో సన్నద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

ఎంసెట్ - 2024 ఫలితాలలో 'అల్ఫోర్స్' జయకేతనం

–విద్యార్థులకు అత్యుత్తమ ర్యాంకులు

కరీంనగర్, మే 18 : (నేటినిజం ప్రతినిధి) ఎంసెట్– 2024 ఇంజనీరింగ్, అగ్రికల్చర్ మరియు ఫార్మసి ఫలితాలలో "అల్ఫోర్స్" విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అత్యధ్భుత ర్యాంకులు సాధించినట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డా? వి. నరేందర్ రెడ్డి వైర్మెన్ తెలిపారు.

విద్యార్థులు వి.హాసిని 114, ఎన్. హేమంత్ 157, జి. శ్రీహాస్ 166, కె. సుప్రియ 296, ఎన్. జ్ఞానద 480, వి. శ్రీముఖి 568, యమ్. వర్షిత్ 575, జి.సాయిమంజునాథ్ రెడ్డి 610, పి.జ్యోతిర్మయిరెడ్డి 863, శ్రీ వెన్నెల 876, తేజస్వీని 942, ఏ.శివవరుణ్ 973, సి.హెచ్. అనూహ్య 950, పి.శ్రీనాథ్ 986, మలిహాఫాతిమా 992 వ ర్యాంకు సాధించారని తెలిపారు. 16 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకు సాధించారని అన్నారు. 39 మంది విద్యార్థులు 2,000ల లోపు ర్యాంకులు, 63 మంది విద్యార్థులు 3,000ల లోపు ర్యాంకులు, 116 మంది విద్యార్థులు 5,000 ల లోపు ర్యాంకులు సాధించి, అల్ఫోర్ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని కొనియాడారు. తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక అత్యద్భుత ర్యాంకులు సాధించడం "అల్ఫోర్స్"కు మాత్రమే సాధ్యమని హర్షం వ్యక్తం చేశారు. ఈ మధ్య ప్రకటించబడిన ఐఐటి (మెయిన్) ఫలితాలలో కూడా "అల్ఫోర్స్" చారిత్రాత్మక విజయం సాధించిందని పేర్కొన్నారు. 450 మంది విద్యార్థులు ఐఐటి (అడ్వాన్సుడ్)కు అర్హత సాధించడం "అల్ఫోర్స్" మరో సంచలనం అన్నారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోదన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కృషివల్ల "అల్ఫోర్స్" ఇంతటి ఘనవిజయాలు సాధించగలుగుతుందన్నారు. రాబోయే ఐఐటి (అడ్వాన్సుడ్), నీట్ ఫలితాలలో కూడా "అల్ఫోర్స్" మహె?న్నత ర్యాంకులతో ముందంజలో ఉంటుందని తెలిపారు. ఫలితాలలో ర్యాంకులు సాధించిన "అల్ఫోర్స్" చిన్నారులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపకమ్ అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

డీజేఎస్ఐ స్కోర్‌లో అగ్ర ర్యాంకింగ్‌తోసుస్థిర వినియోగదారు డ్యూరబుల్స్ లో క్రాంప్టన్ ముందంజ

హైదరాబాద్, మే 18 :విస్తృత శ్రేణి శక్తి ఆదా, సుస్థిరమైన వినియోగదారు ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, తన అత్యుత్తమ పర్యావరణ, సామాజిక, పాలనా (ఇూఉ) పనితీరుకు సంబంధించి డౌ జోన్స్ సస్టైనబిలిటీ ఇండెక్స్ లో అగ్రస్థానాన్ని పొందింది. క్రాంప్టన్ వరల్డ్ వైడ్ ప్రపంచవ్యాప్తంగా 94వ శాతంలో ఉంది మరియు ఆఉఖ హౌస్‌హోల్డ్ డ్యూరబుల్స్ సెక్టార్‌లో తన సహ చరులలో 7వ స్థానాన్ని పొందింది. ఈ రేటింగ్ సుస్థిరమైన అభ్యాసాల పట్ల క్రాంప్టన్ యొక్క అంకితభావాన్ని, పరిశ్రమలో అగ్రగామిగా తన స్థానాన్ని మరింత నొక్కి చెబుతుంది. 1999లో స్థాపించబడిన డౌ జోన్స్ సస్టైనబిలిటీ ఇండెక్స్ ప్రపంచవ్యాప్తంగా బహిరంగ వర్తకం చేసే వేల కొద్దీ కంపెనీల సుస్థిరత పనితీరును అంచనా వేయడానికి ప్రమాణంగా పనిచేస్తుంది. డీజేఎస్ఐ కఠిన మైన మూల్యాంకన ప్రక్రియలో దీర్ఘకాలిక సుస్థిరత్వంపై దృష్టి సారించి, ఆర్థిక, పర్యావరణ, సామాజిక ప్రమాణాల ఆధారంగా కంపెనీలను అంచనా వేయడం ఉంటుంది. ఉదాహరణకు డీజేఎస్ఐ వరల్డ్ దీర్ఘకాలిక ఈ ఎన్ జి ప్రమాణాల ఆధారంగా రాడఖ గ్లోబల్ బ్రాడ్ మార్కెట్ ఇండెక్స్ లోని అతిపెద్ద 2,500 కంపెనీలలో టాప్ 10%ని గుర్తించింది.క్రాంప్టన్ డీజేఎస్ఐ స్కోర్ ఈ సంవత్సరం తన రేటింగ్‌లలో పర్యావరణ సుస్థిరత, ఉత్పత్తి స్టీవార్డ్‌షిప్, అధిక ప్రభావ సామాజిక బాధ్యత కార్యక్రమాలు, వైవిధ్యం, ఉద్యోగుల సంక్షేమం, మానవ మూలధన అభివృద్ధి, పటిష్ట పాలనావిధానాలు వంటి కీలకమైన రంగాలలో భారీ మెరుగుదలలను నివేదించింది. కంపెనీ తన సుస్థిర ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు, సానుకూల మార్పు తీసుకురావడానికి కొత్త అవకాశాలను కోరుతూ, నిరంతర అభివృద్ధి, ఆవిష్కరణలకు తన నిబద్ధతలో స్థిరంగా ఉంటుంది.ఈ రేటింగ్ పై క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ ప్రోమీత్ ఘోష్ మాట్లాడుతూ, "మేం క్రాంప్టన్‌లో చేసే పనికి సుస్థిరత్వం ప్రాథమికమైంది. అందుకే మేం వాటి ప్రధాన శక్తి సామర్థ్యంతో ఉత్పత్తులను డిజైన్ చేసి తయారు చేస్తాం. ఐకానిక్ ఫ్యాన్లు మొదలుకొని మన్నికైన ఎల్ఈడీ లైటింగ్ వరకు, క్రాంప్టన్ ఉత్పత్తులు శక్తి వినియోగాన్ని తగ్గించడానికి మరియు తమ పర్యావరణ పాదముద్రను తగ్గించడానికి వినియోగదారులను శక్తివంతం చేస్తాయి. ప్రతి క్రాంప్టన్ ఉత్పత్తి వినియోగదారులకు వారి ఇల్లు మరియు గ్రహం కోసం బాధ్యతాయుతమైన ఎంపికలను చేయడానికి సాధికారత ఇచ్చేలా మా ఉత్పత్తులు సుస్థిరత్వాన్ని మరింత మెరుగు పరచడానికి మేం నిరంతరం కొత్త సాంకేతికతలు, పదార్థాలను అన్వేషిస్తున్నాం. సుస్థిరమైన అభ్యాసాలు గ్రహానికి మాత్రమే కాదు, మా వ్యాపారం మరియు మా వినియోగదారులకు కూడా అవి మంచివి అని మేం విశ్వసిస్తాం. మరింత సుస్థిర భవిష్యత్తు కోసం మా సామూహిక సాధనలో మా ఉద్యోగులు, కస్టమర్లు, వ్యాపార భాగస్వాములను భాగస్వామ్యం చేయడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని అన్నారు.



Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. Editor